స్థాపితం 1926

The Largest Circulated Telugu Daily from the Capital

రిజిస్టర్ నెం. 22

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 17 సంచిక 163 • హైదరాబాదు 20—6—1964 శనివారం • 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

నగరంలో ప్రదర్శనలు ఊరేగింపులపై నిషేధం

హైదరాబాద్, జూన్ 19

మున్సిపల్ ఎన్నికలదృష్ట్యా జంటనగరాలలో ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని పురస్కరించుకొని నగరపోలీస్ కమీషనర్ శాంతిభద్రతల పరిపోషణకై ఐదుగురు లేక అంతకన్నా ఎక్కువమంది వ్యక్తులు మాత్రమే ఊరేగింపుల తీయరాదని సమావేశాలను ప్రదర్శనలను జరపరాదని కత్తులు లాఠీలలాంటి ఆయుధాల ధరించి తిరుగరాదని రాళ్లు ఇటుకలలాంటివి సేకరించరాదని అభ్యంతరమైన నినాదాల చేయరాదని ఉత్తర్వులు జారీచేశారు. ఈ నిషేధాజ్ఞలు జూన్ 27 వ తేదీ మధ్యరాత్రి వరకు అమలులో ఉంటాయి.

సమాజంలో బలహీనవర్గాల అభ్యున్నతి

శ్రీ పి.వి.జి. రాజుకు తిరిగి స్మారకం

చండిగఢ్, జూన్ 19

దాదాపు 40దినాలుగా అపస్మారస్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజుకు ఈ ఉదయం 8-15కు స్పృహ వచ్చింది. శ్రీ రాజుకు మాట్లాడే శక్తిగూడ వచ్చింది కూడి ఐస్ క్రీం కావాలని అడిగారని శాజావార్త.

నంగల్ వద్ద కారు ప్రమాదములో ఆయనకు పునరావృతమైన తీవ్రస్థితిలో మే 11న స్పృహకోల్పోయి ఈనాటి వరకూ చండిగఢ్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు తెలిసినదే

ఈ ఉదయం పంజాబ్ శాసనసభా మందిరంలో సమావేశమైన కాంగ్రెసు శాసనసభా పార్టీ సభ్యులముందు మాట్లాడుతూ పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ శ్రీ పి.వి.జి. రాజుకు స్పృహవచ్చిన సంతోష వార్తను ప్రకటించారు. వెంటనే అక్కడ ఉన్న వారంతా హర్షం వ్యక్తపరిచారు.

సర్దార్ కైరాన్ రాజీనామా వల్ల ఏర్పడిన పరిస్థితిని పరిశీలించేందుకు ఈ ఉదయం కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశం జరిగింది.

వెంటనే విలేఖరులు ఆసుపత్రికి వెళ్లి శ్రీ పి.వి.జి రాజు సతీమణి శ్రీమతి మాధురీదేవిని కలిశారు. ఆమెకూడా స్వయంగా డాక్టరు కావున భర్త ప్రక్కనే ఉండి ఇచ్చాళ్ళు వైద్యచికిత్సలో తోడ్పడుతుంది. తనభర్తకు ఈ ఉదయము 8-15లకు స్పృహవచ్చినట్లామె తెలియజేసింది. ఒకవారం దినాలనుండి శ్రీ రాజు క్రమంగా అభివృద్ధి సూచిస్తూ కోలుకుంటున్నట్లామె అన్నది. శ్రీ రాజుకు జరిగిన వైద్యచికిత్స చాలా నిర్దుష్టంగా సాగిందనీ ఈరోజు తన తెంతో ఆనందప్రదమైన దినమనీ ఆమె పస్తావించింది.

అంతర్జాతీయ కార్మిక మహాసభ 48వ సమావేశం

అధ్యక్షులుగా శ్రీ ఆర్. ఎల్. మెహతా ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 19

అంతర్జాతీయ కార్మిక మహాసభ 48వ సమావేశానికి హాజరవుతున్న సభ్యత్వదేశాల ప్రభుత్వ ప్రతినిధులు భారత ప్రతినిధి శ్రీ ఆర్. ఎల్. మెహతాను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారని యీరాత్రి యిక్కడ అందిన తంతి సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

శ్రీ మెహతా భారత ప్రభుత్వ కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖలో అదనపు కార్యదర్శి. తనసమావేశానికి హాజరవుతున్న భారత ప్రతినిధి వర్గానికి ఆయన జూన్ 22నుంచి నాయకత్వం వహిస్తారు,

కేంద్రకార్మిక, ఉపాధికల్పన శాఖామంత్రి, శ్రీ డి. సంజీవయ్య జూన్ 21 వరకూ జెనీవాలోవుంటారు. అప్పుడు భారతప్రతినిధి వర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు.

నేపాల్ రాజదంపతుల ఖాట్మండు ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 19

నేపాల్ రాజదంపతులు మహేంద్ర రత్న ఈఉదయం హైలుకేరి ఖాట్మండు వెళ్ళారు.

విమానాశ్రయంలో వారికి కేంద్ర సహాయమంత్రి డా. కె. ఎల్. రావు, చీఫ్ ఆఫ్ ప్రొటోకాల్ శ్రీ ఎస్. కె. వెంకట్రి, నేపాల్ రాయబారి శ్రీ యదునాథ ఖనల్ ఇతర ముఖ్యులు వీడ్కోలిచ్చారు.

సర్దార్ స్వర్ణసింగ్‌కు కైరాన్ మద్దతు

హైకమాండు ఎవరినీ నిర్ణయించనప్పుడు అలా ప్రకటించడంసబబుకాదని ప్రబోధచంద్రవిమర్శ

చండిగఢ్, జూన్ 19

పంజాబ్ కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుడుగా తన తర్వాత కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి సర్దారు స్వర్ణ సింగ్ ను ఎన్నుకోడానికి నేడు సర్దారు ప్రతాపసింగ్ కైరాన్ తన అనుకూల్యాన్ని ప్రకటించారు.

సర్దార్ కైరాన్ తాను స్వర్ణసింగ్‌ను మాతన నాయకుడుగా అంగీకరించగలనని ప్రకటించడం ఆశ్చర్యము కలిగించింది. ఇంతకువరకూ కైరాన్ మాతననాయకత్వం వ్యవహారంలో ఈ వైఖరి అవలంబించ గలరని ఎవ్వరూ భావించలేదు. కానినిన్న కైరాన్ ఢిల్లీ వెళ్ళి కాంగ్రెసు అధిష్ఠాన వర్గముతో చర్చించినప్పుడు అధిష్ఠానవర్గం నిర్ణయించిన వ్యక్తి నైనా తాను బలపరచగలనని చెప్పివచ్చిన సంగతి పాఠకులకు తెలిసినదే.

పార్టీ నాయకుడుగా సర్దార్ స్వర్ణసింగ్‌ను నిలిపేట్లయితే అంగీకారము సాధించబడగలదని కైరాన్ నేటి ఉదయం కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశంలో తెలియజేశారు. సర్దార్ స్వర్ణసింగ్ సమర్థుడు, నిష్పాక్షికంగా వ్యవహరించే వ్యక్తి. పంజాబ్ రాజకీయాలకు దూరంగా ఉన్నవ్యక్తి అని సర్దార్ కైరాన్ ప్రస్తావించారు.

పంజాబ్ విధానసభ మాజీ సభాపతి శ్రీ ప్రకాశ్‌వీర్ ఈ ప్రకటనను విమర్శిస్తూ పార్టీ నాయకత్వానికి ఇంకా కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఎవరినీ నిర్ణయించి చెప్పనప్పుడు సర్దార్ కైరాన్ సర్దార్ స్వర్ణసింగ్ పేరును పేర్కొనకుండా ఉంటే బాగుండేదనారు. ఈ పరిస్థితిలో సర్దార్ కైరాన్ ఈ మన్యను ఇలాప్రస్తావించడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.

తుఫానుతాకిడివల్ల ముగ్గురిమృతి

రాజ్‌కోట్, జూన్ 19

ఈమధ్య సౌరాష్ట్ర దక్షిణతీరాన్ని తగిలిన తుఫానులో ఒకదేశీ బోటు ప్రమాదానికి గురై దానిలోగల 12 మందిలో ముగ్గురు మరణించారు, మిగతా తొమ్మిదిమంది ఈదుకొని ఒడ్డుచేరారు.

ధైర్య సాహసాలకు బహుమతులు

ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లకూ ఒక పోలీసు కానిస్టేబుల్‌కూ లభ్యం

న్యూఢిల్లీ, జూన్ 19

బిహారులో సబ్ ఇన్‌స్పెక్టరు శియోదత్ సింగ్‌కు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టరు వీరేంద్ర సింగ్‌కూ, ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు నగరానికి చెందిన కానిస్టేబుల్ మహమ్మద్ జఫర్‌కూ ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు ఇచ్చే పోలీసు పతకాన్ని బహూకరించటానికి రాష్ట్రపతి సమ్మతించారు.

సర్వశ్రీ శియోదత్‌సింగ్, వీరేంద్ర సింగ్ పచారీ వీరిరువురూ, ఆయుధాలు కలిగి ఉన్న బందిపోట్ల బృందాలు రెంటితో రెండు సందర్భాలలో పోరాడి ఏడుగురు బందిపోట్లను హతమార్చారు. నేరము చేస్తున్న ఒకకారు డ్రైవరును అటకాయించటములో శ్రీ మహమ్మద్ జఫర్ తనకు ప్రమాదము సంభవించటానికి వీలున్నప్పటికీ లెక్కచేయక అతిధైర్యముగా పని చేశారు.

ఈ పోలీసు పతకాన్ని పొందిన వీరు ముగ్గురూ అద్భుతమైన ధైర్య సాహసాలనూ, నాయకత్వ లక్షణాలనూ, విధి నిర్వహణలో శ్రద్ధాసక్తులనూ ప్రదర్శించారు.

సహకారసంఘాలుసాధిస్తాయని శ్రీ ఎస్. కె. డే. ఆశాభావం

రాష్ట్రాల సహకార శాఖామంత్రుల వార్షిక సమావేశ ప్రారంభం

హైదరాబాద్, జూన్ 19

సమాజంలో బలహీనవర్గాల అభ్యున్నతికి ఇంతవరకూ వివిధ చర్యలు తీసుకున్నప్పటికీ గణనీయమైన అభివృద్ధిని సాధించడం జరగలేదనీ, సహకార సంఘాలు యీ లక్ష్యాన్ని సాధించగలవనీ సహకార సంఘాలు ఉత్పత్తిదారులకూ, వాడకందార్లకూ సమాజంలోని బలహీనవర్గాలకూ ప్రయోజనకరంగా ఉండడమే గాక సమాజానికంతకూ కూడా శ్రేయస్సును సాధించిపెట్టాలని కేంద్ర సమాజ వికాస సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే ఇక్కడ ప్రగతిని సమీక్షించారు.

దొంగ సహకారసంఘాలను కూకటివేళ్ళతో పెల్లగించాలనీ కొందరు స్వార్థపరులు చేజిక్కిన యీ సహకార రంగాన్ని వారి నుంచి తప్పించాలనీ ఆ రంగం శక్తిమంతంగాక్రమబద్ధంగానిర్వహించబడాలంటే స్వంత వనరులుండాలనీ శ్రీ డే చెప్పారు,

వీరు రెండు రోజుల పాటు జరుగుతున్న రాష్ట్ర సహకారశాఖ మంత్రుల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ సహకారోద్యమ ప్రగతిని సమీక్షించారు

ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధ రంగాలలో సహకార సంఘాల నిర్వహణ విషయమై పరిశీలన జరిపిన అనేక నిర్వహణ బృందాలను గురించి ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి శ్రీ ఎస్-కె-డే ఆయాబృందాలు సమర్పించే నివేదికలను ప్రభుత్వం క్షుణ్ణంగాపరిశీలించిన పిమ్మట దేశంలో సహకార ఉద్యమను వ్యాప్తికి సంబంధించిన సమగ్ర స్వరూపము రూపొందించడం జరుగుతుందనీ, ఈఅంశాలు చతుర్థ ప్రణాళికలో చేర్పబడతాయనీ అన్నారు.

సహకార రంగంలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించబడిందనీ ఆయితే ఈఉద్యమం శాలూకాప్రధానఆశయాలకు ఇంకా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవలసి ఉన్నదనీ ఆయన అన్నారు. ఈ ఆశయం సాధించడానికి మార్కెటింగ్ ప్రాసెసింగ్, వాడకం సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలకు సహకార సంఘాలద్వారా ఋణసౌకర్యం కల్పించాలనీకూడా ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆహార ధాన్యాల ధరలు పెరగకుండా చూడటానికి జరుగుతున్న కృషిలో సహకార మార్కెటింగ్ సంఘాలు నిర్వహిస్తున్న ప్రధానమైన పాత్రను గురించి ప్రస్తావిస్తూ శ్రీ ఎస్-కె-డే గత సంవత్సరం సహకార మార్కెటింగ్ సంఘాల ద్వారా రూ28కోట్ల విలువ మేరకు మాత్రమే ఆహారధాన్యాల అమ్మకం జరిగిందనీ, కాగా ఈసంవత్సరం ఈ సంఘాలు రూ100కోట్ల విలువమేరకు ఆహారధాన్యం వ్యాపారం చెయ్యవలసి ఉంటుందనీ అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయం అందజేస్తున్నప్పటికీ ఈఉద్యమంలో రోజువారీ కార్యక్రమాలలో ప్రభుత్వప్రమేయం, అజమాయిషీ ఉండకూడదనీ, ఇందుకుగాను వివిధ రంగాలలో సహకార సంఘాల సమాఖ్యలను ఏర్పాటుచెయ్యాలనీ, ఆ సమాఖ్యలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కొన్ని బాధ్యతలను వప్పగించడానికి వీలవుతుందని శ్రీ డే తెలియచేశారు సహకార సంఘాలకు, వాటిసభ్యులకు ప్రయోజనకరంగా ఉండగలిగితే ఈ సమాఖ్యల ఏర్పాటుకు ప్రభుత్వం అన్నివిధాలా సహాయం చెయ్యగలదనీ ఇందుకు ప్రభుత్వంనుంచి పూర్తిమద్దతు లభించగలదనీ ఆయనఅన్నారు. సహకారశిక్షణ, సహకార విద్యా కార్యక్రమాలను పూర్తిగా భారత జాతీయ సహకార సమాఖ్య, రాష్ట్రసహకార సమాఖ్యలకు అదిలీచేయడం జరిగినదనీ ఉన్నతస్థాయి వ్యక్తులకు-అధికారులూ అనధికారులూ, సహకార కళాశాల మేనేజిమెంటులో శిక్షణ యివ్వడానికి జాతీయ సహకార మేనేజిమెంటు శిక్షణ సంస్థను త్వరలో నెలకొల్పడానికి తలపెట్టారనీ శ్రీ డే చెప్పారు,

గ్రామ, బ్లాకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సహకార, సమాజ వికాస పంచాయతీరాజ్య సంస్థల మధ్య సమన్వయం సరిగా లేనందుకు ఆయనవిచారము వెలిబుచ్చారు, ఆ విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశానికి సక్రమంగా యేర్పాట్లు చేసినందుకు శ్రీ డే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు.

సమాజ వికాస, సహకారమంత్రిత్వ శాఖ ఉపమంత్రి శ్రీ బి.ఎస్. మూర్తి అంతకుముందు మాట్లాడుతూ, సహకారమన్నది ప్రజలు తమ ప్రయోజనాలను రక్షించుకోడానికి రూపొందించుకున్న అహింసాత్మక ఆయుధమని చెప్పారు,

రాష్ట్ర ప్రభుత్వాలలో సహకార శాఖ మంత్రులకు తోడు ఈ సమావేశానికి ప్రణాళిక సంఘం, రిజర్వు బ్యాంకుఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, భారత జాతీయ సహకార సంఘం, జాతీయ సహకార, అభివృద్ధిసంస్థ, ఈ సహకారోద్యమానికి సంబంధించిన కేంద్ర మంత్రిత్వశాఖలు వీటి ప్రతినిధులుగూడా హాజరయ్యారు సహకార రంగంలో గొప్పగా కృషి చేసిన ప్రముఖులు ప్రొఫెసర్ డి-ఆర్. గాడ్గిల్, శ్రీ వి. ఎల్. మెహత, ప్రొఫెసర్ డి. జి. కార్వే మొదలైన వారుగూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయదారులకు ఇతోధికంగా పరపతి

సహకార సంఘాలు కల్పించవలసిన ఆవశ్యకతనుగూర్చి ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జూన్ 19

సహకారకేంద్ర బ్యాంకుల పరపతి పరిధిని విస్తరింపజేయాలని అప్పుడే ఉత్పత్తి స్కీముల అమలుకు కొరవడే ప్రద్యం సమకూర్చినవారమవుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు పేర్కొన్నారు.

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఎక్కువ పరపతి సౌకర్యాల కల్పించడంవల్ల ద్రవ్యోల్బణం పెరుగదని ఉత్పత్తి పెరుగడానికి దోహదకారి కాగలదని వీ న్నారు. రాష్ట్రాల సహకార శాఖామంత్రుల సమావేశానికి నేడు జూబ్లీహాలులో ప్రారంభోత్సవం చేస్తూ వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమంలో సహకారసంఘాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని రక్షణ అవసరాల తర్వాత వ్యవసాయోత్పత్తి పథకాలకే దృఢీయస్థానాన్ని ఇస్తున్నామని అందువల్ల సవరైన ఉత్పత్తి చారుడగు రైతుకు తగినంత పరపతి సౌకర్యాల కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సూచించారు. ఆధునిక వ్యవసాయ విధానాలను మన రైతులు అవలంబించాలంటే వారికి పరపతి సౌకర్యాల ఇతోధికంగా కల్పించక తప్పదన్నారు వీరు.

మన దేశంలోని వ్యవసాయ చారులకు రు. 1800కోట్ల పరపతి కావలసి ఉండగా సహకార సంఘాలు రు.255 కోట్ల మాత్రమే సమకూర్చగలుగుతున్నాయని అందువల్ల సహకార సంఘాల ఆర్థికంగా బలపరచాలని గ్రామీణ ప్రాంతాలకు ఎక్కువ ద్రవ్యాన్ని సమకూర్చాలని ఆంధ్ర ముఖ్యమంత్రి వివరించారు. సహకార బ్యాంకులు ఎక్కువ ధనాన్ని సేకరించగలుగడానికి ఈ బ్యాంకులు ఎక్కువ వడ్డీని ఇవ్వచూపాలని ఐతే రైతులకు ఇచ్చే ఋణాల వడ్డీరేటును గూడా కొంత హెచ్చించినా నష్టము లేదని అన్నారు వీరు. సహకారసంస్థల పెట్టుబడి శక్తిని పెంచడానికి రిజర్వు బ్యాంకు దీర్ఘకాల పరపతిని ఇవ్వడమే కాక జిల్లాపరిషత్తులు పంచాయత్ సమితులు మున్సిపాలిటీలు తమ నిధులను సహకార సంఘాలకు తరలించాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు. సహకార వినిమయ సంఘాల ఆర్థిక వనరుల అభివృద్ధి పరచాలన్నారు. సమాజంలోని బలహీనవర్గాల ఆర్థిక పరిస్థితిని కాగుపరచ వలసిన అవశ్యకతను ఇప్పుడైనా గుర్తించినందుకు వీరు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సహకార ఉద్యమం ప్రధానమైన ఇబ్బందుల ఎదుర్కొంటున్నదని భవిష్యత్తు ఉజ్జ్వలముగా ఉండగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పోలెండ్ నుండి యంత్ర సామగ్రి దిగుమతి

వాణిజ్య ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జూన్ 19

పోలెండు- భారత దేశాలు ఒక వాణిజ్య ఒడంబడికను కుదుర్చుకున్నాయి. ఆ ఒప్పందంమీద వార్సాలో నిన్న సంతకాలు జరిగాయి. 1965-66 సంవత్సరాలకు ఆ రెండు దేశాల మధ్య వర్తకపు పర్యాట్లకు గాను ఉభయదేశాల వాణిజ్యప్రతినిధి వర్గాల మధ్య సంప్రతింపులు పూర్తయిన మీదట ఒప్పందం కుదుర్చుకోడం జరిగింది

ఆ ఒప్పందం మేరకు 1966 నాటికి ఉభయ దేశాలమధ్య 88 కోట్ల రూపాయల విలువగల వ్యాపారం జరుగుతుంది. భారతదేశం ఇంజనీరింగ్ సరుకులు, నూలువస్త్రాలు, తయారీ సరుకులు రకరకాలవి ఎగుమతి చేస్తుంది. ముడిఇనుము, మెగనీసు ఖనిజము, అభ్రకం జంతువార సరుకులు, పొగాకు మొదలైన సంప్రదాయ సిద్ధమైన సరుకుల వ్యాపారం విస్తరిస్తారు. చమురుతీసిన అవిసిపిట్టుకూడ పోలెండు దిగుమతి చేసుకుంటుంది. పోలెండు భారతదేశానికి ఉక్కు యంత్రపు పనిముట్లు జవుళి యంత్రాలు, రకరకాల రసాయనికాలు ఎగుమతిచేస్తుంది.

బొగోటాలో బాంబు ప్రయోగాలు

బొగోటా (కొలంబియా), జూన్ 19

కొలంబియారాజధానిబొగోటాలో ఫ్యాక్టరీలపైనగృహాలపైన, వాణిజ్య వ్యవస్థలపైన గత 18 గంటలలోనూ అనేక బాంబు ప్రయోగాలు జరిగి భీతావహ పరిస్థితి ఉత్పన్నమైనట్లు పోలీసు అధికారులు గతరాత్రి తెలియజేశారు.

మొదటి రెండు గంటలలోనే 15 పేలుళ్ళు సంభవించాయట. నష్టాల వివరాలు తెలియరాలేదు.

సహకారోద్యమానికి జాతినేత నెహ్రూఅవిరళసేవ:

రాష్ట్రాల సహకారశాఖా మంత్రుల నివాళి

హైదరాబాద్, జూన్ 19

జాతినేత జవహర్లాల్‌కు రాష్ట్రాల సహకారశాఖల మంత్రుల వార్షిక సమావేశం నివాళిఘటించినది.

"మన ప్రియతమ నెహ్రూ నిర్యాణంవల్ల ఏర్పడ్డ జాతీయ విషాదఛాయల్లో ఈసమావేశం జరుగుచున్నదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు: ఈసహకారోద్యమం జీవిత విధానంవంటిదని నెహ్రూ పేర్కొన్న అభిప్రాయాన్నే తాను ప్రస్తావించడానికి మిసహా మరో విధంగాచెప్పి న్యాయాన్ని చేకూర్చజాలనని ఆయన అన్నారు.

నెహ్రూ అస్తమయం అనంతరము జరుగుతున్న అఖిలభారత తొలిసమావేశం ఇదేనని కేంద్రసహకార, సమాజ అభివృద్ధిశాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే అన్నారు. నెహ్రూ హృదయానికి సహకారోద్యమం ప్రియతమమైనదని ఆయన అన్నారు. కేంద్రములో ఒక మంత్రిత్వశాఖను ఈఉద్యమముకోసం సృష్టించడంద్వారా ఆయన మహోన్నతమైన సేవచేశారని శ్రీ డే చెప్పారు.

కేంద్ర సహకార డిప్యూటిమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి కూడా నెహ్రూ సేవలకు నివాళి అర్పించారు.

జాతినేత స్మృత్యర్థం ఈసమావేశములో పాల్గొన్న సభ్యులు రెండునిమిషాలపాటు నిలుచుని మౌనంపాటించారు.

మైసూరులో రవాణాశిబిరం

న్యూఢిల్లీ, జూన్ 19

మైసూరు రాష్ట్రములో బెల్గాం జిల్లాలో హిడ్కాల్ వద్ద, తూర్పుపాకిస్తాన్ నుంచి తరలివచ్చిన శాంతిశరణార్థుల కొరకు ఒక రవాణా శిబిరాన్ని తెరుస్తున్నారు. ఈశిబిరం రెండు వందల అరవై ఐదు రూపాయలకు మించి ఖర్చు అవుతుందని అందనా ఒక వెయ్యి కుటుంబాలకు దీనిలో వసతి యేర్పాటుచేయవచ్చును.

హిడ్కాల్ డామ్ ప్రాజెక్టుకొరకు మైసూరు ప్రభుత్వము సేకరించిన స్థలములో కొంత భాగంలో ఈశిబిరాన్ని యేర్పాటు చేస్తారు. దీని వైశాల్యము 60 ఎకరాలు.

ఇతర సౌకర్యాలకుతోడు దీనిలో సమాజ కేంద్రము, పదిపడకల ఆసుపత్రి, ఒక పాఠశాల, రోడ్లు, నీటి సప్లయ్, రోడ్లవెంట దీపాలు మొదలైన వాటినికూడా యేర్పాటు చేస్తారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన శాంతిశరణులకు గుడారాలు యేర్పాటు చేస్తారు. వారికి 16వేల కొండ్లు పాలపొడిని సన్లయ్ చేయటానికి యేర్పాట్లు జరిగాయి.

తపాలబిళ్ళల సలహా సంఘం పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, జూన్ 19

తపాలబిళ్ళల సలహా సంఘాన్ని భారత ప్రభుత్వము పునర్నిర్మించింది. తపాలబిళ్ళల సేకరణ నిపుణులకు కొత్త సంఘములో ఇతోధిక ప్రాతినిధ్యము ఇచ్చారు. వారిసంఖ్య రెండునుంచి నాలుగుకు పెంచారు కొత్తసంఘము అధ్యక్షులు కేంద్ర కమ్యూనికేషన్సుశాఖ కార్యదర్శి తపాలబిళ్ళల సేకరణ విషయములో ఈసంఘము భారత ప్రభుత్వానికి సల్హా ఇస్తుంది.

తేనాలి మున్సిపాలిటీ ఉపాధ్యక్షత

తేనాలి, జూన్ 19

తేనాలి మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకసమావేశంలో వైస్‌చైర్మన్‌గా సిరిపురపు శ్రీరాములు ఎన్నికయినారు ఈ సమావేశానికి మున్సిపాలిటీ చైర్మన్ కార్యదర్శి శ్రీరాములుఅధ్యక్షత వహించారు.

తాండూర్ ఇబ్రాహింపట్టణం పంచాయత్ సమితులు

హైదరాబాద్, జూన్ 19

తాండూరు పంచాయత్‌సమితి అధ్యక్షునిగా పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షునిగా ఎం. చంద్రశేఖర్ పోటీలేకుండా ఎన్నికయినారు. ఇబ్రాహింపట్టణం పంచాయత్ సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్ అనంతరెడ్డి నారాయణ గౌడ్ ఎన్నికయినారు.

మెథానల్ ఫ్యాక్టరీ స్థాపనకు భారతదేశానికి ఋణం

న్యూఢిల్లీ, జూన్ 19

బొంబాయిలో భారత దేశపు తొలి మెథానల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి యునైటెడ్ స్టేట్సు 7.8 మిలియన్ డాలర్లఅప్పు ఇస్తున్నది. ఈసంబంధంగా ఉభయ ప్రభుత్వాలమధ్య ఒప్పందంకుదిరింది

ప్లాస్టిక్స్, ఔషధాలు, రెసిన్, కృత్రిమఫైబర్, అద్దకం ద్రవ్యాలతయారీకి ప్రధానముగావాడబడేరసాయనిక ద్రవ్యం మెథానల్. ఈఫ్యాక్టరీ స్థాపనవల్ల ఈ రసాయనిక ద్రవ్యంలో భారతదేశం స్వయంసమృద్ధతను సాధిస్తుంది, 1965లో ఇది ఉత్పత్తినిప్రారంభిస్తుంది.

విషాన్నంవల్ల మరణం

హైదరాబాద్, జూన్ 19

మహబూబునగరంజిల్లా కొత్తూరు గ్రామవాసి రామయ్య విషాన్నం తినడమువల్ల నిన్న మరణించాడు.

ఈ ఆహారము తిన్న మరో ఇద్దరి పరిస్థితిగూడా ఆందోళకరంగాఉన్నది. ఈతనికి ఆహారములో విషము కలిపాడని అనుమానించబడే బాలయ్య తప్పించుకొని పోయాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇందుకూరుపేట వెంకటగిరి పంచాయత్ సమితులు

నెల్లూరు, జూన్ 19

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట సమితి అధ్యక్షునిగా ఆనంతక్తవత్సల రెడ్డి ఉపాధ్యక్షునిగా గునుపాటి సుబ్బరామిరెడ్డి నేడు ఏకగ్రీవంగా ఎన్నికయినారు-

వెంకటగిరి సమితి అధ్యక్షునిగా రాజకుమార్ గోపాలకృష్ణయాచేంద్రి ఉపాధ్యక్షునిగా పి-రాఘవరెడ్డి ఎన్నికయినారు.

హైదరాబాద్, జూన్ 19

పంచాయత్ ప్రసిడెంట్ మరియు ఒక అడ్వొకేట్ ఎన్నికల రికార్డుల తొలగించారన్న కారణముగా కృష్ణా జిల్లా మడివర్ల పంచాయత్ సర్పంచ్ ఎన్నికలు ఆగిపోయినవి- వీరిద్దరూ ఎలక్షన్ ఆఫీసరు నుండి పంచాయత్ రికార్డుల లాగుకున్నారట- పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రాల సహకార శాఖామంత్రుల సమావేశాన్ని నిన్న జూబ్లీహాలులో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు.

తుర్క్ మేనియన్ భాషలో బైరాంఖాన్ గీతాలు

మాస్కో, జూన్ 19

పదహారవ శతాబ్ది తొలి భాగములో జీవించిన ప్రముఖ కవి బైరాంఖాన్ గీతాలను కొన్నింటిని తుర్క్ మేనియన్ రిపబ్లికులో కనుగొన్నారు. బైరాంఖాన్ భారతదేశంలో స్థిరపడిపోయిన కవి ఈదొరికిన గీతాలు 2వేలపాదాలవరకూ ఉన్నాయి. తుర్క్ మేనియన్ భాషలో ఉన్న ఈ గీతాలు-ఇది ఆ భాషలో తొలిరచనగా భావించబడుతున్నది-మానవీయత, దేశభక్తి, ఆధ్యాత్మికత, ప్రణయం ప్రతిబింబిస్తున్నాయి బైరాంఖాన్ ప్రముఖ పర్షియన్ కవి కూడా.

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు

జులై 3న ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 19

పారిశ్రామికాభివృద్ధి బ్యాంకుకు ప్రారంభోత్సవం చేయడానికి జులై 3 వ తేదీన బొంబాయికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వెళ్ళారు. అదేరోజు సాయంత్రం తిరిగి ఢిల్లీకి వస్తారు.

క్రొత్తగా ఏర్పరచబడే ఈబ్యాంకు రిజర్వుబ్యాంకుకు సమీపంగా పనిచేస్తుంది. పరిశ్రమలకై మధ్యకాలిక దీర్ఘకాలిక రుణాలు ఇస్తుంది.

బర్మానుండి 261మంది భారతీయుల రాక

కలకత్తా, జూన్ 19

రంగూన్ నుండి 7 సార్లు విమానాలు ఎగిరి 261 మంది భారత జాతీయులు బర్మానుండి వచ్చారు.

వీరిలో ఎక్కువమంది మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లకు చెందినవారు.

తత్తెరలకు పదును పెట్టే కొత్తయంత్రం

లండన్, జూన్ 19

కత్తెరలకు పదును పెట్టడానికి సాధారణంగా పెద్ద చక్రం ఒకదానిని ఉపయోగిస్తారు. ఇది చాలా శ్రమతో కూడినపని.

అంతశ్రమపడ నవసరం లేకుండా సులభంగాపదును పెట్టడానికి బ్రిటన్‌లో తయారుచేసిన యంత్రానికి బ్రస్సెల్స్ అంతర్జాతీయ ప్రదర్శన ఇంజనీరింగ్ విభాగంలో బంగారు పతకం బహుమతిగా లభించినది. రకరకాల కత్తెరలకూ, కత్తులకూ సానపెట్టడానికి పనికి వస్తుంది ఈ యంత్రం.

పాఠశాలల్లో కొత్త తరగతులు

ఏర్పాటుకు మంజూరీఇవ్వడానికి జిల్లా పరిషత్తులకు అధికారం

హైదరాబాద్, జూన్ 19

జిల్లా విద్యా శాఖాధికారులతో సంప్రదించి కొత్తగా తరగతుల ఏర్పాటునకు మంజూరీ ఇవ్వడానికి ప్రభుత్వం జిల్లాపరిషత్తులకుఅధికారాన్ని ఇచ్చింది.

ఆంధ్ర ప్రాంతములో వివిధ మునిసిపాలిటీలలోని స్కూళ్లకు కొత్తతరగతుల ఏర్పాటుకు జిల్లా పరిషత్తులు ఈ విధముగా మంజూరీ ఇవ్వవచ్చు కాని తెలంగాణా ప్రాంతములో మునిసిపాలిటీలలోని స్కూళ్ల విషయమై కొత్త తరగతులకు జిల్లా విద్యాధికారులే అనుమతి ఇస్తారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక స్కూళ్లలో ఆరవతరగతి తెరవడానికి బాలుర పాఠశాలలైతే 15 మంది, బాలికల పాఠశాలలైతే 10 మంది విద్యార్థులు కనీసము ఉండాలి.

భాషా పండితులకై స్కాలర్‌షిప్‌లు

హైదరాబాద్, జూన్ 19

నాలుగు సంవత్సరాల కొరకుగాను ఏడాదికి పది నెలలపాటు నెలకు రూ. 60 చొప్పున ఇచ్చు 500 స్కాలర్‌షిప్‌లను భాషా పండితుల కొరతనివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మంజూరు చేసింది. సెకండరీ పాఠశాలలందు తెలుగు పండితుల కొరత కలదు.

ఈ స్కాలర్‌షిప్‌లపై వర్తమాన సంవత్సరములో అయ్యే రూ. 3లక్షల వ్యయములో సగ భాగము ప్రభుత్వం సగ భాగము జిల్లాపరిషత్తులు మునిసిపాలిటీలు భరిస్తాయి.

ప్రధాని బస మార్చరట

న్యూఢిల్లీ, జూన్ 19

మునుపు వెల్వడిన రీతిగా ప్రధాని తన ప్రస్తుత నివాస గృహాన్ని మార్చే ఉద్దేశం లేదని ప్రధాని కార్యాలయపు సన్నిహిత వర్గాలద్వారా తెలియవస్తున్నది.

పంచాంగ కర్తల సంఘం శ్రేష్ఠ శుభప్రదము
రా 8-49 స్వాతి రా 12-56
ఉ శే వ 6-20 వరకు
మత్రత్రయ ప్రారంభ
(శాలివాహన శకము: 30-3-1886)
20-6-1964 శని వారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 జూన్ 1964
శని వారము

నగర కార్పొరేషన్ ఎన్నికలు

—(o)—

హైదరాబాదు నగర కార్పొరేషన్ యెన్నికల కోలాహలము ప్రారంభమైనది. గోడల మీది వ్రాతలు, రోడ్ల మీద చెక్కిన నినాదాలు యీ కోలాహలానికి నిదర్శనాలైయున్నవి. ఓటింగుచేయవలసిన తేదీ ఈనెల యిరువది యెనిమిది; అనగా ఇందుకు గడువు మరొక యెనిమిది దినాలున్నదన్న మాట. ఈ యెనిమిది దినాలలో యీ కోలాహలము మరింత విజృంభించ గలదు. పోటీచేయు అభ్యర్థుల సంఖ్య యెన్నుకోవలసిన అభ్యర్థుల సంఖ్యకన్న చాల యెక్కువగా నున్నది. ఒక్కొక్క స్థానానికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయుచున్నట్లు చెప్పవచ్చును. అందుచేత ఓటర్లుజాగ్రత్తగా ఆలోచించు కొనవలసియుండును. హైదరాబాదు నగర ఓటర్లు విద్యావంతులు. అందుచేత వీరు సరియైన నిర్ణయము చేయగలరని విశ్వసించుచున్నాము.

హైదరాబాదు నగర కార్పొరేషన్‌లో ఎన్నికల పద్ధతి ప్రవేశపెట్టబడిన తరువాత ఇదిమూడవ యెన్నిక. ఇంతకు పూర్వము జరిగిన యెన్నికలలో కాంగ్రెసు పక్షానికి అధిక సంఖ్యాబలము లభించినది. హైదరాబాదు నగర ఓటర్లు యిప్పటివరకు సమంజసమయిన నిర్ణయము కావించి కాంగ్రెసుపక్షానికి అధికసంఖ్యాబలము లభింపజేసినారు ఈసారి గూడ అదేవిధముగా కాంగ్రెసు పక్షానికి అధిక సంఖ్యాబలము లభించగలదని ఆశించుచున్నాము. ఇప్పటివరకు అరడజను మంది అభ్యర్థులు పోటీ లేకుండా యెన్నుకొనబడినారు; యిది కాంగ్రెసు పక్షానికి లభించిన ప్రథమ విజయము. ఈ ప్రథమ విజయము సంపూర్ణ విజయానికి సూచనయని చెప్పవచ్చును.

హైదరాబాద్ నగరము సర్వాంగ సుందరముగా సమస్త సదుపాయాలతో అభివృద్ధిచెందవలసి యున్నది. ఇందుకొరకు ఒక బృహత్ ప్రణాళిక గూడ రూపొందించబడినది. గడచిన కొన్ని సంవత్సరాలలో నగర జనాభా చాల పెరిగినది. గృహ నిర్మాణము వేగముగా అధిక సంఖ్యలో జరుగుచున్నది. ఇందుకు అనుగుణముగా నగర సదుపాయాలను గూడ అభివృద్ధి చేయవలసి యుండును. అన్నిటికన్న మిన్నగా నగర కార్పొరేషన్‌కు ఆర్థికపుష్టి సమకూరవలసి యుండును. ఇందుకొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారము మిక్కిలి అవసరమైయున్నది. ఈ సహకారము సంపాదించవలెనన్నచో ఒక సువ్యవస్థితమైన పథకము నగర కార్పొరేషన్‌లో ఉండి కార్పొరేషన్ పరిపాలనా బాధ్యతను స్వీకరించవలసి యుండును. జనసంఘము, మజ్లిస్ వంటి పక్షాలు మత ప్రాతిపదికమీద పనిచేయుచున్నట్టివి. అందుచేత ఆపక్షాలు యీ బాధ్యతను సమర్థవంతముగా నిర్వహించుట సాధ్యము కాజాలదు. ఇక స్వతంత్ర అభ్యర్థుల సంగతి వేరుగా చెప్పవలసిన అక్కర లేదు. ఒక నిశ్చితమైన లక్ష్యము గాని, నిర్ణీతమైన విధానాలు గాని లేని ఈస్వతంత్రులు యెన్నడుయెక్కడికిపోవుదురో, యేమిచేయుదురో యెవరికీ తెలియదు. శాసన సభల లోను, యితర సంఘాల లోను స్వతంత్రులు వ్యవహరించుపద్ధతి అందరికీ తెలిసియేయున్నది. ఈనాడు నగర కార్పొరేషన్ యెన్నికల రంగము లో సువ్యవస్థితముగా నుండి కార్పొరేషన్ పరిపాలనా బాధ్యతను స్వీకరించగలిగిన పక్షము కాంగ్రెసు ఒక్కటే. అందుచేత నగరఓటర్లుకాంగ్రెసు పక్షానికే ఓటుచేసి తమ పౌర బాధ్యతలను నిర్వహించగలరని ఆశించుచున్నాము.

విజయవాడలో 18 మంది విడుదల

విజయవాడ, జూన్ 19

విజయవాడ గృహదహనాల సందర్భంగా అరెస్టయిన 87 మందిలో 18 మందిని విడుదల చేశారు. వీరిలో 5 గురిని నిర్నిబంధంగా విడుదల చేశారు; మిగిలినవారిని బెయిలుపై విడుదల చేశారు.

ఇంకా అనేక బెయిలు దరఖాస్తులు నేడు విచారించబడుతున్నాయి.

విదేశ ద్రవ్య క్రమబద్ధపు చట్టం ఉల్లంఘన

1964 ఏప్రిల్‌లో 94 కేసులలో తీర్పు

న్యూఢిల్లీ, జూన్ 19

1947వ సంవత్సరపు విదేశ మారక ద్రవ్య నిబంధనల క్రమబద్ధపు చట్టాన్ని ఉల్లంఘించిన సందర్భంలో 1964 ఏప్రిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శాఖాధికారులు 94 కేసులలో తీర్పు చెప్పి మొత్తం రు.91693 పెనాల్టీ విధించారు. రు. 1,27,970 విలువగల భారత కరెన్సీ, రు. 245 విలువగల విదేశ కరెన్సీ ఆప్తు చేసి భారత ప్రభుత్వ శాఖాలో జమ చేశారు.

కృష్ణా-గోదావరి జలాలు

ముఖ్యమంత్రుల సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, జూన్ 19

ఈనెల 20 వ తేదీన జరుపదలచిన కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రితో జరుగాల్సిన ఆంధ్ర మహారాష్ట్ర మైసూర్ ముఖ్యమంత్రుల సమావేశం వాయిదా వేయబడింది. కృష్ణాగోదావరి నదీ జలాలగూర్చి ఈసమావేశము ఏర్పాటుచేయబడి ఉండెను. ఈసమావేశం వచ్చేనెల జరుగుతుంది. ఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

టర్కీ దురాక్రమణ ప్రమాదం నుండి సైప్రస్‌కు సమితి రక్షణ

భద్రతా సంఘంలో

సైప్రస్ ప్రతినిధి విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 19

టర్కీనుండి దురాక్రమణ ప్రమాదాన్ని యెదుర్కొనడానికై ఐక్యరాజ్య సమితి రక్షణను కోరుతూ భద్రతా సంఘంలో సైప్రస్ ప్రతినిధి సైప్రస్ సమస్యలకు ఒక రాజకీయ పరిష్కారాన్ని సమితి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రీసులో లీనీకరణ తప్ప సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియస్‌కు మరే పరిష్కారమార్గమూ అంగీకారం కావడం లేదనీ గ్రీక్ సైప్రాయిట్ నాయకత్వం పట్ల నమ్మకం సడలిందనీ టర్కీ ఆరోపించింది.

సైప్రస్ సమస్యపై భద్రతామండలిలో చర్చలు తిరిగి ప్రారంభం కాగానే నిన్న టర్కీ, సైప్రస్ ప్రతినిధులు పరస్పర దూషణలతో ఆరోపణలు చేసుకున్నారు.

ఇరాక్ నూతన ప్రభుత్వం

బీరుట్, జూన్ 19

లెఫ్టినెంట్ జనరల్ తహాకీ ఎహియా ఇరాక్‌లో నూతన మంత్రివర్గాన్ని నిర్మించినట్లుబాగ్దాద్ రేడియో నిన్న ప్రకటించింది.

గుంటూరులోని గుడిసెలు కూడా పరశురామప్రీతికాగల వనివదంతులు:పోలీస్‌కాపలా

విజయవాడ నుండి 200 అగ్నిప్రమాద బాధిత కుటుంబాల వలసరాక

గుంటూరు, జూన్ 19

విజయవాడలో అగ్నిప్రమాదాలకు గురియైన దాదాపు 200 బాధితకుటుంబాలు గుంటూరులో తమ బంధువుల ఇండ్లకు వలసవచ్చినట్టు విచారణవల్ల తెలుస్తున్నది.

గుంటూరులోగల నెహ్రూనగర్, పాట్టి శ్రీరాములు నగర్, కర్లపాలెం తోట వంటి కొన్ని ప్రాంతాలలో గల గుడిసెలకు నిప్పంటించ బడనున్నట్టు గుంటూరులో వదంతులు వ్యాపిస్తున్నాయి

జాగ్రత్తగా ఉండడానికి గాను 18 గురు అవాంఛనీయ వ్యక్తులను పట్టణంలో అరెస్టుచేసినట్టు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రాధాకృష్ణన్ నాయర్ చెప్పారు. పోలీసులు జాగరూకులయి ఉన్నారనీ, గుడిసెలు గల ప్రాంతాల్లో రిజర్వు పోలీసు రాత్రి పగలూ గస్తీ ఏర్పాటు చేయబడినదని చెపుతూ అలాంటి సంఘటనలు ఏవీ పట్టణములోసంభవించవని ఆయన ప్రజలకు హామీయిచ్చారు- పరిస్థితి ప్రశాంతంగా ఉందనీ, వదంతులను నమ్మవలసిన అవసరమేమీలేదని అన్నారు. కొన్ని గుడిసెలు అగ్నిప్రమాదానికి గురికానున్నాయని ప్రకటించే ఒక కరపత్రాన్ని ఒకబస్తీలో గోడకు అంటించిన ఒక యువకుడినికూడా పోలీసులు అరెస్టుచేయగా, కేవలం తమాషాకే కానాపనిచేశానని ఆయువకుడు చెప్పాడు.

విజయవాడలో సంభవించిన అమానుష కృత్యాల పట్ల శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిరాశాన్ని వ్యక్తపర్చారు. ఈ అగ్నిప్రమాదాల బాధితులకు శాశ్వత ప్రాతిపదికపై సహాయాన్ని అందజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు- ఇంతవరకు యిచ్చిన సహాయం సరిపోదనీ, కనీస అవసరాలు కూడా తీరజాలవని ఆయన చెప్పారు.

గుంటూరు ప్రజలు కూడా అప్రమత్తులయి వంతులవారిగా రాత్రిళ్లు ఆ ప్రాంతాల్లో గస్తీ తిరుగుతున్నారు.

"ఉత్తమమానవుడు శ్రీ వినోబాభావే"

ఫిల్ము శాఖ డాక్యుమెంటరీ చిత్రం

బొంబాయి, జూన్ 19

ఫిల్ము శాఖ ఇటీవలతీసిన "ఉత్తమ మానవుడు శ్రీ వినోబాభావే" అనే డాక్యుమెంటరీచిత్రం ఈనెల19వతేదీన దేశవ్యాప్తంగా విడుదలఅవుతుంది. ఈ చిత్రంలో ప్రస్తుత కాలంలో ఉత్తమ విద్వాంసుడు- ఋషిగా పేరెన్నికగన్న శ్రీ ఆచార్య వినోబాభావే జీవిత చరిత్రను చిత్రీకరించడం జరిగింది- శ్రీభావే తోటివారి కార్యక్రమం, ఆయన నిరంతరకృషి,ఆయన ఆలోచనా పద్ధతి, సామ్యవాది తో ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం ఆయనచేస్తున్న సేవ ఈ చిత్రంలో వివరించారు.

గగోడే అనే గ్రామంలో గడచిన ఆయన బాల్యం, బరోడాలో పాఠశాల, కళాశాలలలో ఆయన విద్యాధ్యయనం, వారణాసిలో ఆయన ఆశ్రమజీవితం, 1916లో వార్ధాలో గాంధీసందర్శనం కాలుకు దృశ్యాలు ఈ చిత్రంలో చూపారు.

భూదానోద్యమ చరిత్రకూడా ఈ డాక్యుమెంటరీ చిత్రంలో సవివరంగా చిత్రీకరించ బడింది.

భారతీయ వార్తా చిత్రం

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అస్థికలను దేశములోని వివిధ పుణ్య నదులలో నిమజ్జనం చేసే సమయములో ప్రజలు శ్రద్ధాంజలి ఘటించడం, భారతీయ వార్తా చిత్రంలో చూపబడింది ఈ వార్తాచిత్రం జూన్ 19వ దేశమంతటా విడుదల చేయబడుతుంది.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కోరికననుసరించి ఆయన చితాభస్మంలో కొంతభాగాన్ని విమాన దళం, దేశమంతటా వివిధ ప్రాంతాల్లో వెదజల్లటాన్ని గూడా ఈ చిత్రంలో చూపించారు.

ఘనా నుంచి వచ్చిన ముత్సుల ప్రతినిధివర్గం కీ॥ శే॥ ప్రధాన మంత్రికి శ్రద్ధాంజలి ఘటించడానికి శాంతి మాట్ వద్ద పుష్పగుచ్ఛాన్ని వుంచటం, ఆ తర్వాత శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని ఘనా ప్రజలు, అధ్యక్షుని తరపున విచారాన్ని వెలిబుచ్చటం గూడా ఈ వార్తా చిత్రంలో చూపించారు.

శ్రీ నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటించడానికై వారు, లండన్ నగరాలలో జరిగిన సభలకును విదేశీ విశేషాలలో చూపించారు.

కామారెడ్డి సమితి అధ్యక్షతకు 3గురిపోటీ

(గోలకొండ పత్రిక విలేఖరి)

కామారెడ్డి, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పంచాయతి సమితుల ఎన్నికల సందర్భమున నియమించిన నిగ్గురు సభ్యుల ప్రతినిధివర్గంలో ప్రదేశ్ కాంగ్రెస్ వారు ప్రత్యేకముగా పంపిన ప్రతినిధి రాందేవు హాజరుకాలేదు. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ హన్మంతరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. వి. రెడ్డి ఈనెల 14వ తేదీన కామారెడ్డి గంజు వర్తకసంఘ ధర్మశాలహాలులో పంచాయతి సమితి సభ్యుల సమావేశ మేర్పరచి కాంగ్రెస్ తరపున సమితి అధ్యక్షస్థానానికి ఎవరుఉండేలా కూడదు నని సభ్యులచే రహస్యముగా తెలుసుకొన్నారు.

ప్రస్తుత రంగములో పట్లూరు ఎల్లారెడ్డి సర్పంచ్ సుధుసూదన్‌రెడ్డి మరియు ప్రస్తుతము సమితి అధ్యక్షులుగా యున్న కె. రాజారెడ్డి అధ్యక్ష స్థానము కొరకు పోటీ చేయుచున్నారని పరిశీలకులు భావించుచున్నారు.

అన్ని విధాలా గొప్పవ్యక్తి నెహ్రూ

మాంచెస్టర్‌లో భక్త్యంజలి

లండన్, జూన్ 19

20వ శతాబ్దపు ప్రపంచ నాయకులలో ఒకడు శ్రీ నెహ్రూ అన్ని విధాలా గొప్పవ్యక్తి అన్నారు మాంచెస్టర్ ఆర్చిడికాన్ వెనరబుల్ ఎ. నెల్విన్ లియాన్ మాంచెస్టర్‌లో. జూన్ 9న జరిగిన ఈ సభలో మాంచెస్టర్ లార్డు మేయర్ ఆల్డర్మన్ విలియమ్ చాడ్‌విక్ వారి భార్య మాంచెస్టర్ భారతీయులూ పాల్గొన్నారు. శ్రీ నెహ్రూ రాజకీయ విజ్ఞతనూ, ప్రపంచ శాంతికి వారుచేసిన కృషినీ, వారి దేశభక్తినీ తన ప్రజల పరిస్థితిని మెరుగుపరచడానికి వారుచేసిన కృషినీ మాంచెస్టర్ ఆర్చిడికాన్ ప్రశంసించినారు.

లోకల్ లైబ్రరీ అథార్టీ కేంద్ర కార్యదర్శిపై ఆరోపణలు

మహబూబ్‌నగర్ జిల్లా సభ్యుల సమావేశంలో తొలగింపును కోరుతూ తీర్మానం

మహబూబ్‌నగర్, జూన్ 19

మహబూబునగరం జిల్లా లోకల్ లైబ్రరీ సభ్యుల సమావేశము ఈ నెల 11న స్థానిక సెంట్రల్ లైబ్రరీలో జరుపబడినది.ఈసమావేశంలో లోకల్ లైబ్రరీ కేంద్ర కార్యదర్శి సయ్యద్ అలీ హాష్మీపై వచ్చిన ఆరోపణలను గూర్చి చర్చించి కార్యదర్శిని ఈస్థానం నుండి తొలగించి తగిన చర్య తీసుకొనుటకై డైరెక్టరాఫ్ పబ్లిక్ లైబ్రరీనికోరుతూ ఒక తీర్మానంగావించారు

సయ్యద్ అలీ హాష్మీ కొన్నివందల రూపాయిలు స్వాహా చేసినట్లు వదంతి బయలుదేరినది.

ఉత్తమ పంచాయత్ సమితి

అనంతపురం, జూన్ 19

అనంతపురం జిల్లాలో కదిరి పంచాయత్ సమితి ఉత్తమ పంచాయత్ సమితిగా ప్రకటించబడింది. దీనికి రు. 10 వేలు నగదు బహుమతిని రాష్ట్రప్రభుత్వం ఇస్తుంది. తాడిపత్రి తాలూకాలోని సెనగలగూడూరు గ్రామ పంచాయత్ ఈ జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయత్‌గా ప్రకటించబడినది. దీనికి రు. 5వేలు నగదుబహుమతి లభిస్తుంది.

దిగుమతి లైసెన్సుల నిమిత్తం దరఖాస్తుల గడువు తేదీ పొడిగింపు

బొంబాయి, జూన్ 19

1964 ఏప్రిల్ నుంచి 1965 మార్చి వరకల మధ్యకాలానికిగాను దిగుమతి లైసెన్సు నిమిత్తం టెక్స్‌టైల్ కమిషనరు కార్యాలయానికి దరఖాస్తులు పంపుకొనే గడువుతేదీ 1964 మే 31వ తేదీనుంచి 1964 జూన్ 30వతేదీవరకు పొడిగించడ మైందనీ, అయితే సిరాబాడకందారులు దిగుమతుల శాఖ జాయింట్ చీఫ్ కంట్రోలర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపుకొనే గడువు తేదీ మారలేదనీ టెక్స్‌టైల్ కమిషనరు కార్యాలయము పేర్కొన ప్రకటనలో వెల్లడి చేసింది.

పీపుల్స్ యాక్షన్ కమిటి

నూతనముగా ఫరూఖ్ స్థాపిస్తున్న కొత్తపక్షం

శ్రీనగర్, జూన్ 19

కాశ్మీర్ చర్యాసంఘం అధ్యక్షుడు మీర్వయిజ్ మౌల్వి ఫరూఖ్ తననాయకత్వాన స్థాపించబోయే నూతన పార్టీకి "పీపుల్స్‌యాక్షన్ కమిటి" అని పేరు పెట్టనున్నట్లు నిన్న ప్రకటించాడు. నిన్నకాశ్మీర్ లోయప్రాంతపు అన్ని భాగాలనుండి వచ్చిన రాజకీయ కార్యకర్తలు సమావేశమై చర్చలుజరిపి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

కొత్తపార్టీ కార్యక్రమము,వివిధ సమస్యలపట్ల నిర్దిష్ట విధానము ప్రకటి చేయుకు ఫరూఖ్‌కు అధికారమిస్తూ తీర్మానించబడింది. మరో రెండు రోజుల్లో ఈ వివరాలను ఫరూఖ్ ప్రకటిస్తారట.

అక్టోబరు 24నుండి రొడేషియా అవతరణ

సాలిస్బరీ, జూన్ 19

ఈ యేడాది అక్టోబరు 24 నుండి దక్షిణ రొడీషియాను రొడేషియాఅని వ్యవహరిస్తారు.

ఆరోదినం ఉత్తర రొడేషియా స్వతంత్రజాంబియాగా అవతరిస్తుంది.

న్యాసాలాండ్ జులై 6న మాలావి అని వ్యవహరింపబడుతుంది. న్యాసాలాండ్ తోసహా ఉత్తర దక్షిణ రొడేషియాలు రొడేషియా న్యాసాలాండ్ మాజీ ఫెడరేషన్ సభ్యదేశాలు.

మఫిలిండో విదేశాంగ మంత్రుల ద్వితీయ సమావేశం రద్దు

టోకియో, జూన్ 19

మఫిలిండో విదేశీ మంత్రుల సమావేశం ఈరోజున కూడా జరుగవలసి ఉంది గాని ఇండోనీషియా గెరిల్లా ఉపసంహరణను గురించిన సరైన సమాచారం అందనందున రద్దయినట్లు ఫిలిప్పీన్స్‌మధ్యవర్తి సాల్వడార్ లోపెజ్ ప్రకటించాడు.

యమ్. ఏ., బి.టెక్., పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 19

1964 మార్చి ఏప్రిల్‌లో జరిగిన యమ్. ఏ., యమ్-ఎస్-సి- పరీక్షా ఫలితాలు దిగువ యివ్వబడినవి:

యమ్. ఎ. (ప్రీవియస్) తెలుగు

రోల్ నెం. 432 433 434 435 436 437 438 439 441 442 443 444 445 446 447 448 451 452 453 454 457 460 464 469 470 471 474 475 476 479 480 482 484

యమ్, ఏ. [ఫైనల్] తెలుగు

మెరిటు ప్రకారం ప్రథమ శ్రేణి

840 జి. వెంకటాచారి.
828 పి. ఎల్ - నరసింహమూర్తి.
825 యమ్ భారతరావు.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం. 811 812 813 815 817 818 820 821 822 824 836 838 841 883.

తృతీయ శ్రేణి

రోల్ నెం. 814 816 819 826 827 829 830 832 833 834 837 839.

[ఫిలాసఫీ ప్రీవియస్]

రోల్ నెం. 251 254 256 258 262 264 265 266 267 268 269 271 272 273 276.

రోల్ నెం. 281 275గల అభ్యర్థుల ఫలితాలు తర్వాత ప్రకటింపబడుతాయి.

ఫిలాసఫీ (ఫైనల్)

685 రోల్ నెంబరుగల సయ్యదలీ అస్‌ఘర్ వర్గము శ్రేణిలో ప్యాస్ అయ్యాడు.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 683 684 686 687 688 689 691 692 694.

తృతీయ శ్రేణి

రోల్ నెం: 690 693 695.

హిందీ [ప్రీవియస్]

రోల్ నెం: 116 117 118 119 121 122 123 124 125 128 129 130 131 132 133 134 137 138 140 142 143 145 146 147 149 150 151 152 156

పొలిటికల్ సైన్సు (ప్రీవియస్)

రోల్ నెం: 279 280 281 283 284 285 286 287 288 289 290 292 293 294 295 296 297 298 299 302 306 307 308 310 311 317 321 323.

పట్లికు అడ్మినిస్ట్రేషను (ప్రీవియస్)

రోల్ నెం: 328 329 330 331 334 335 337 338 339 340 341 343 344 345 348 352 353 354 355 357 358 359 360 361 365 367 372.

సంస్కృతం [ఫైనల్]

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి

791 టి. విశ్వనాథశర్మ
795 కృష్ణాచార్య పర్షేడ్కర్.
792 నెంబరుగల అభ్యర్థి తృతీయ శ్రేణిలో ప్యాసయ్యారు.

బాటనీ [ఫైనల్]

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి

రోల్ నెం: 224 223 201 225 219 204 206 212 200 216 197 210 199.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 198 202 205 207 208 209 211 213 215 217 218 220 221 222.

బి.టెక్.,

1964 మార్చి/ఏప్రిల్‌లో జరిగిన బిటెక్ 1, 2, 3, 4, 5 (ఇంటిగ్రేటెడ్) పరీక్షా ఫలితాలు.

బి. టెక్ 1

ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు.

రోల్ నెం: 1 2 3 4 6 7 8 9 12 13 14 15 16 19 20 23 24 26 27 28 30 32 33 34 35 36 37 39 43 46 49 52 53 54 55 59 62. 63 67 68 69 70 71 73

నెంబర్లుగల అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు.

బి. టెక్ 2

ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు.

రోల్ నెం: 74 75 76 77 79 80 81 83 85 88 89 92 93 94 97 99 100 101 103 104 105 107 108 113 114 115 116. 117 118 119 120 121

నెంబర్లుగల అభ్యర్థులు పరీక్ష పూర్తి చేశారు.

బి. టెక్ 3

ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు.

రోల్ నెం: 122 123 124 125 126 127 128 129 130 131 132 133 134 135 136 137 138 139 140 141 142 143 144 145 146 147 148 149 150 151 152 153 154 155 156 157 158 159 160 161 163 164.

రోల్ నెం: 167గల అభ్యర్థి పరీక్ష పూర్తి చేశాడు.

బి. టెక్ 4

ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు.

రోల్ నెం: 168 169 170 171 173 174 175 176 177 178 179 180 181 182 184 185 186 187 188 189 190 191 192 193 194 195 196 197 198 199 200 202 203 204 205 206.

(శేష పేజీ చూడుడు)

దేశానికి ఉక్కు కర్మాగారాల ఇతోధిక ఆవశ్యకత

అభివృద్ధిచెందిన దేశాల్తో ఇండియా సరితూగవలసిఉన్నదని కేంద్ర ఉక్కుమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి ఉద్ఘాటన

హైదరాబాద్, జూన్ 19

పారిశ్రామికాభివృద్ధి రంగములో బ్రిటన్‌కు అమెరికావంటి ఇతర అభివృద్ధిచెందిన దేశాలతో ఇండియా సరితూగవలసి ఉందనీ అందుకొరకుఉక్కు కర్మాగారాలు ఇతోధికంగా అవసరమున్నాయని కేంద్రఉక్కు మరియు గనులశాఖామంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి నిన్న సాయంత్రంహైదరాబాదుమున్సిపల్ కార్పొరేషనువారు తమ గౌరవార్థం ఇచ్చినవిందులో ఉద్ఘాటించారు.

ప్రభుత్వ మరియు ప్రైవేటురంగాలలో కొన్ని ఉక్కుకర్మాగారాలు పని చేస్తున్నందుకు సంతోషకరంగా ఉందనీ అయితే అవిసరిపోవనీ, అత్యధికంగా ఉక్కుఉత్పత్తి చేయవలసిఉందనిఆయన అన్నారు.

ప్రధానినెహ్రూ నిర్యాణానంతర్యాత ఇండియా కష్టమైన, క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నదనీ, కాంగ్రెసు వాదులు తమనాయకుడిని ఎన్నుకొనే విషయంలో సమయోచితంగా, సక్రమంగా కృషిజరిపి వారిని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

అంతకుముందు మేయరుశ్రీబలాలాల్ గుప్తా శ్రీసంజీవరెడ్డికి స్వాగతం చెప్పారు.

ఈనాడు దేశానికి మునుపెన్నటికన్న అత్యధికంగా సమైక్యత అవసరమనీ ఏసమస్యనైనాదిద్దుకుపోగలమనే వ్యక్తి శ్రీనెహ్రూ ఈనాడులేనందుగా మనల్ని కాపాడగలశక్తి ఐకమత్యమేనని యావత్తుప్రజకు ఆయన విజ్ఞప్తి చేశారు.

నెహ్రూ తర్వాతఎవరు?అని అనేకసార్లు ప్రశ్నించినప్పుడు శ్రీనెహ్రూ ప్రజలే ఎన్నుకుంటారని సరైనజవాబు ఇచ్చారనీ ఆయన తెలిపినట్లుగానే నెహ్రూఅనంతర నాయకుని ప్రజాస్వామ్య పద్ధతిని ప్రజాప్రతినిధులెన్నుకున్నారనీ చెప్పారు.

పాఠశాలలలో శాస్త్ర పరికరాల కొనుగోలుకు 4 లక్షలు మంజూరు

హైదరాబాద్, జూన్ 19

సెకండరీపాఠశాలల్లో శాస్త్రవిద్యా బోధనను మెరుగు పర్చడానికి కావలసిన లేబరేటరీపరికరాలను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేసినది యీ మంజూరీ మొత్తం నుండి కొనుగోలు చేసే పరికరాలను పాఠశాలలకు పంపిణీ చేయబడుతుంది.

ఉస్మానియా రిజిస్ట్రార్ అమెరికా పర్యటన విశేషాలు

వాషింగ్‌టన్, జూన్ 19

ఉస్మానియా యూనివర్సిటి రిజిస్ట్రారు శ్రీ బి. వి. ఆర్. విఠల్ అమెరికాలో జరిపిన పదిరోజుల పర్యటన ఫలితంగా అమెరికన్ విద్యాసంస్థలకు ఈయూనివర్సిటికి మధ్య నూతన వినిమయ కార్యక్రమానికి మార్గాలు ఏర్పడినాయి.

ఉస్మానియా యూనివర్సిటి బదుపుతున్న మూడవ పనికార కార్యక్రమం విస్కాన్సిన్ యూనియవర్సిటిలో విస్కాన్సిన్‌లో తెలుగుచదివే అమెరికన్ విద్యార్థులకు వేడారిపాటు విదేశంలో శిక్షణఇచ్చేపని ఉస్మానియా యూనివర్సిటిలో జరుగుతున్నది.

శ్రీవిఠల్ ఈపర్యటనలో అమూడు అమెరికన్ యూ



హైదరాబాద్-ఎ

ఆదివారం జూన్ 21

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: 6-55సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు), 7-30 అమరవాణి 7-45 అంకాదాస్ అప్టే: ఖయాల్ 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం, ఘంటసాల వెంకటేశ్వరరావు, 8-30 సుబద్ధ సంగీత్: 8-45 పిల్లలకుపాటలు 9-00 వాతావరణ సూచన, 9-30 వ్రిసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి స్త్రీలకార్యక్రమము, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 వాతావరణ సూచన, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం 3-00తరుణభారతి యువజనుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 4-00 ప్రసార సమాప్తి.

సా॥6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 నగరవాణి నగర ప్రేక్షకులకు రూపకం 7-00 తె-వా, 7-15 మెహఫిల్ షేర్: స్వీయకవిత (ఉర్దూ), 7-30 సేరలో చేరండి రూపకం 7-45 చిత్రసీమ 8-15 ఆంగ్లములో 8-25 విరామ సంగీతం 8-30 అంకాదాస్ అప్టే: ఖయాల్ 8-45 శాస్త్రీ ప్రసార పత్రిక 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టిశారణ మువల్లనైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనము ను, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము) నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

కాంగ్రెస్ అభ్యర్థులకు
మున్సిపల్ ఎన్నికలలో
బాడ్జీలు దొరుకును

వెంకటేశ్ ప్రెస్
గౌలిగూడ, హైదరాబాద్.
ఫోన్: 44104.

A. A.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ యొక్క పాత ఫర్నీచర్

వేలం అమ్మకం

హైదరాబాద్ సుల్తాన్ బజార్ లోని బ్యాంక్ ఆవరణలో 21-6-64 ఆదివారం ఉ॥ 10-30 గం. పాత ఫర్నీచర్, వుడెన్ కౌంటర్లు, ఆఫీసు టేబుల్స్ చిన్న పెద్ద సైజులలో కుర్చీలు, సోఫాసెట్, టెంపీలు, స్టూల్స్, స్క్రీన్స్ మొదలగువాటిని వివిధ లాట్లలో బహిరంగవేలం ద్వారా అమ్మబడును.

బ్యాంకు పనివేళలలో 20-6-64 శనివారం తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 44111

ఉత్తమ జీవితసాధన కైస్త్రీలను విద్యావంతుల్ని చేయాలి

సమాజాభివృద్ధి కార్యక్రమంలోని మహిళా కార్యకర్తలకు శ్రీమతి సదాలక్ష్మి ఉద్బోధ

హైదరాబాద్, జూన్ 19

సమాజాభివృద్ధి కార్యక్రమంలోని మహిళా కార్యకర్తల జిల్లా స్థాయి సదస్సుకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి నిన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ సదస్సు మూడురోజులపాటు జరుగుతుంది. ఈ ఉత్సవానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజిరెడ్డి అధ్యక్షత వహించారు.

జాతినేత జవహర్లాల్ నెహ్రూ స్మృత్యర్థం రెండు నిమిషాలపాటు మౌనం పాటించబడినది. దేశాభివృద్ధి కార్యక్రమంలో మహిళలు మహత్తర పాత్రను నిర్వహించవలసి ఉందని శ్రీమతి సదాలక్ష్మి పేర్కొన్నారు. స్త్రీల జీవితాన్ని, స్థితినీ మార్చడానికి విద్యాపరివ్యాప్తి ఎంతో అవసరమని ఆమె అన్నారు. అందువల్ల స్త్రీవిద్యకు ప్రాధాన్యస్థానం ఇవ్వబడినదని చెప్పారు.

ఉత్తమజీవితాన్ని గడపడానికిగాను ఇతర స్త్రీలకు విద్యాబోధన గరపాలని శ్రీమతి సదాలక్ష్మి సమాజాభివృద్ధి కార్యక్రమంలో నిమగ్నులైన మహిళా కార్యకర్తలకు ఉద్బోధించారు.

శ్రీమతి సంగం లక్ష్మీబాయి మరియు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ కూడా మాట్లాడారు.

శ్రీమతి గాయత్రి అతిథులకు స్వాగతంచెప్పి, చివరకు ధన్యవాదాలర్పించారు

—....

చుట్టుమానడానికి పది పాఠాలు

జూన్, జూన్ 19

లోగడ అమెరికన్ వైద్యనిపుణులు సిగరెట్లు కాల్చడంవల్ల ఊపిరితిత్తుల్లో వ్రణ వేస్తుందని చేసిన ప్రకటన ప్రపంచంలో చాలా నుండికి అలజడి కలిగించింది. జర్మనీలో సిగరెట్ల అలవాటు మాన్పించడానికి ప్రత్యేక శిక్షణాశాలే ప్రారంభమైనాయి.

హేమవరులో డాక్టరు జోకిమ్ ఫ్రిట్జ్ సిగరెట్లు కాల్చేవారు వారంతటవారే మానేలా చేయడానికి ఒక వైద్య కేంద్రం ఏర్పాటు చేశారు. దీనిలో అతడు వారికి వారంతటవారే మానడానికి వీలయిన శిక్షణ యిస్తాడు. దీనిలో మొదటి సారిగా 11 గురు ఆడవారు, 14 గురు పురుషులు చేరారు. వారికతడు ప్రత్యేకపు పథ్యం, ఆహార విహార నియమాలు విధిస్తాడు.

వారంతా వీలయినంతవరకూ బహిరంగ స్థలాలలో తిరగాలనీ, వారికి కాల్చాలన్న వాంఛ మరీ ఎక్కువైతే వారికి నచ్చిన రకం సిగరెట్లు కాల్చాలని ఆదేశించాడు. (ఇన్ఫ్యూ)

—....

సంగల్ ఫ్యాక్టరీచే భద్రతా రికార్డు యేర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 19

భారతదేశపు ఫర్టిలైజర్ కార్పొరేషన్ శాఖలుకు సంగల్ ఫర్టిలైజర్, హెవీ వాటర్ ఫ్యాక్టరీ, రెండేళ్ళలో రెండోసారి పదిలక్షల గంటలకు పైగా ఎట్టి ప్రమాదం జరగకుండా నిర్విరామముగా పనిచేసి, భద్రతా రికార్డును యేర్పాటుచేసింది.

1964మార్చి 18నుంచి 1964 ఏప్రిల్ 30 మధ్యకాలంలో ఈరికార్డు యేర్పాటు చేయబడింది.

ఈసంగల్ ఫ్యాక్టరీ మొదటిసారి 1962నవంబరు 22, 1963జనవరి 30 మధ్యకాలంలో ఈరికార్డును సాధించింది. ఆకాలంలో ఈఫ్యాక్టరీ 1.25 మిలియన్ గంటలు ప్రమాదం ఏదీ లేకుండా పనిచేసింది పట్టికు రంగంలో యేర్పాటు చేయబడినసంస్థ ఈభద్రతా రికార్డును సాధించటం అదే మొదటి సారి.

—

రష్యాకు బొకారో స్టీల్ కార్పొరేషన్ అధ్యక్షుని ప్రయాణం

కేంద్ర ఉక్కుగనులశాఖ కార్యదర్శి కూడా

హైదరాబాద్, జూన్ 19

బొకారో ఉక్కు కర్మాగారం స్థాపనకు చెందిన వివరాలన్నీ సమాలోచించడానికి బొకారో ఉక్కు కార్పొరేషన్ అధ్యక్షుడు, కేంద్ర ఉక్కుగనులశాఖ కార్యదర్శిత్వరలో రష్యాకు వెళ్ళనున్నట్లు కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి నిన్న వెల్లడించారు.

తాను రష్యాగాని మరో దేశంగాని వెళ్ళే కార్యక్రమ మేమీలేదని కూడా ఆయన తెలిపారు. దేశంలో ఉన్న ఉక్కు కర్మాగారాలు ఇతర గనులు సందర్శించేందుకు కూడా ఎట్టి కార్యక్రమమూ తలపెట్టలేదని ఆయన ప్రస్తావించారు ఇటీవలనే తానీశాఖను తీసుకున్నందున శాఖకు చెందిన ఆయా వ్యవహారాలు ఇంకా అధ్యయనం చేస్తున్నానన్నారు.

మద్రాస్ లో కెనెడీస్టాంపు విడుదల ఉత్సవం

మద్రాసు, జూన్ 19

స్వర్గీయ ప్రెసిడెంటు కెనెడీ, స్వర్గీయ ప్రధాని నెహ్రూ, వారిజీవిత కాలం అంతా విశ్వమానవ ఏకత్వాన్ని నిరూపించటానికి నిర్విరామంగా కృషి చేశారని దక్షిణభారతంలో అమెరికన్ కాన్సల్ - జనరల్ డాక్టర్ ఆల్బర్టు బి. ఫ్రాంక్లిన్ నిన్న సాయంత్రము ఇక్కడ చెప్పారు.

"ఈ మహానాయకులిద్దరూ మానవ భావ సంపదకు, వ్యక్తి గౌరవానికి రెండు మూల స్తంభాలలా రూపొందారు విశ్వమానవులంతా ఒకచేనని చెరొక వైపునుంచి చెప్పారు" అన్నారాయన.

మైలాపూరులోని శ్రీనివాసశాస్త్రి హాలులో స్వర్గీయ జాన్ ఎఫ్. కెనెడీ సంస్మరణ తపాలబిళ్ళల విడుదలఉత్సవ సందర్భములో చెప్పారు.

స్వర్గీయ కెనెడీ అధికారంలోఉన్నది మూడు సంవత్సరాలకు లోపు కాలమే అయినా ఆ స్వల్ప కాలంలోనే మానవ జాతి యావత్తును ఆయన కౌగలించుకొన్నారు. మానవ జాతి ఆయనను కౌగలించుకొన్నది. అని డా॥ ఫ్రాంక్లిన్ అన్నారు.

"మానవుడు తనకర్తవ్యాన్ని కాను నిర్వహించాలి" అన్న గీతా సత్యాన్ని నమ్మిన వ్యక్తి స్వర్గీయ కెనెడీ అని అమెరికన్ కాన్సల్ - జనరల్ అన్నారు.

జూన్ కెనెడి 47 వ వర్ధంతి రోజున గత మే 29 న ఈ తపాల బిళ్లను విడుదల చేశారు ఆరోజున అమెరికా అంతటా గల దాదాపు 35,000 పోస్టాఫీసులలో 50కోట్ల ఈ"అయిదుసెంట్ల" బిళ్లలు అమ్మడానికి పెట్టారు.

ఈ బిళ్ళ మీద కెనెడీ బొమ్మ, చిరజ్యోతి ఉన్నాయి. ఈబొమ్మలచుట్టూ అంతన "ఆ వెలుగు నుంచి వెలువడే జ్యోతి ప్రపంచానికి నిజమైన వెలుగు నిస్తుంది" అన్న అర్థం వచ్చే ఇంగ్లీషు వాక్యం వ్రాసిఉన్నది.

మద్రాసు మేయరు శ్రీ ఎస్. కృష్ణమూర్తి ప్రసంగిస్తూ కెనెడీ శాంతిపావురంనాటి వారనీ వారిఆశయాదర్శాలు ప్రపంచానికి మార్గదర్శకాలుగా ఉండగలవని అన్నారు. రంగు భేదం లేని ప్రపంచం కెనెడీకితగిన స్మారకచిహ్నం కాగలదన్నారాయన.

అమెరికా సమాచార కార్యాలయం [యు. ఎస్. ఐ. ఎస్.] ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ విలియం జి. విల్కాక్స్ ఈ ఉత్సవంలో పాల్గొన్న ప్రముఖులకు అమెరికా రాజధాని నగరం గురించిన సచిత్ర గ్రంథపత్రికలుబహూకరించారు. సదస్యులకు కెనెడీ స్టాంపు తొలి రోజు కవర్లు పంచిపెట్టారు.

ఉత్సవ ప్రారంభంలో స్వర్గీయ ప్రధాని జవహర్లాల్ స్మృతిచిహ్నంగా ఒక నిమిషం అంతా మౌనముగా నిలుచున్నారు.

—....—

సిమ్లాలో విశ్రాంతి కేంద్రం

స్త్రీ వైద్యులకు, నర్సులకూ

న్యూఢిల్లీ, జూన్ 19

స్త్రీ వైద్యులకూ, నర్సులకూ ఒక విశ్రాంతి యాత్రా కేంద్రాన్ని సిమ్లాలో త్వరలోనే నెలకొల్పనున్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ యిందు నిమిత్తం సిమ్లాలో మాల్ రోడ్డులో ఒక భవనాన్ని తీసుకున్నది. ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న స్త్రీలు పక్షం రోజులు శలవు తీసుకుని ఆకేంద్రంలో స్వల్ప చార్జీయిచ్చి గడపవచ్చును.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ క్రింద రాష్ట్ర ఆరోగ్యశాఖల క్రింద పనిచేసే అవివాహిత స్త్రీలకు దేశంలో ఎక్కడ వున్నవారైనా ఆ సౌకర్యం ఏర్పాటుచేశారు. అయితే వైద్య విద్యార్థినులూ, ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఒంటరి స్త్రీలు యీ సౌకర్యాన్ని పొందవచ్చు

ఆవిశ్రాంతి కేంద్రంలో విడిదిదిగడానికి సంబంధించిన సమాచారం యీ క్రింది చిరునామాకు వ్రాసి పొందవచ్చు. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయం, మాతాశిశు సంరక్షణ విభాగం, న్యూఢిల్లీ."

—

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యత్వం

హైదరాబాద్, జూన్ 19

విశాఖపట్టణం అడ్వొకేట్ శ్రీ చింతలపాటి బంగారురాజు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యునిగా నియమింపబడినారు.

—

పెప్టిక్ అల్సర్ పై ఉపన్యాసం

హైదరాబాదు, జూన్ 19

ఉస్మానియా వైద్యకళాశాల మెడికల్ సైన్సెస్ ఇన్ స్టిట్యూటు ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఎస్. హుసేన్, ఎం. ఎస్, 1964 జూన్ 20 వ తేదీ సా॥ 4-00 గంటలకు హైదరాబాద్ రెసిడెన్సీలోని ఉస్మానియా వైద్యకళాశాల మెడికల్ సైన్సెస్ ఇన్ స్టిట్యూటు ఆడిటోరియం నెంబరు లెక్చర్ హాలులో "పెప్టిక్ అల్సర్" అనే విషయంపై ప్రసంగ వ్యాసం చదువుతారు.

మలేశియా అగ్ర నాయక చర్చలు నేడే ప్రారంభం

టోకియో, జూన్ 19

మలేశియా శిఖరాగ్ర చర్చలనిమిత్తము ఇండోనీషియా, ఫిలిప్పీన్ల అధ్యక్షులు, మలేశియా ప్రధాని రేపు శనివారం ఉదయంసమావేశంకానున్నట్లు ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియో నేడు వెల్లడించాడు.

మూడు దేశాలవిదేశాంగమంత్రులు అగ్ర నాయకసమావేశానికై అజెండా తయారు చేయడానికి తిరిగి సమావేశమైన సందర్భంగా డా॥సుబాంద్రియో ఈ ప్రకటన చేశాడు.

అగ్రనాయక సమావేశంలో ఒక ఒప్పందం కుదిరితే అవకాశం ఇప్పుడు ఏర్పడినదని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు డియాస్ దాదో మకపగల్ నేడు అభిప్రాయం వెల్లడించాడు.

మలేశియా భూభాగంనుండి ఇండోనీషియా గెరిల్లాలఉపసంహరణ ప్రారంభమైనట్లు భాయి ప్రభుత్వంనుండి వర్తమానం అందిన తర్వాత శిఖరాగ్ర చర్చలకు అజెండా తయారు చేయడానికి విదేశాంగ మంత్రులసమావేశం జరిగింది. అంతకు మునుపు ఈ సమావేశం రద్దయినది కూడా.

టోకియోలో రేపు ఉదయం 9-30 లకు అగ్రనాయక సమావేశం మొదలవుతుంది.

ప్రస్తుత పరిస్థితిని సమీక్షించడం ప్రస్తుత సమస్యల శాంతియుత పరిష్కారానికి ప్రతిపాదనల పరిశీలన- ఈ రెండు అంశాలు అజెండాలో చేర్చబడినట్లు కూడా విదేశాంగ మంత్రులు తెలిపారు.

.....

పాకిస్తాన్ తుఫాను మృతుల సంఖ్య 330

కరాచీ, జూన్ 19

పాకిస్తాన్ లోని సింధు ప్రాంతంలో గత వారంలో సంభవించిన భారీ వర్షాలు- తుఫాను కాకిడులకు చనిపోయిన వారి సంఖ్య ఇప్పుడు 330కి పెరిగింది. మట్టి అను గ్రామంలో నిన్న మరో 66 శవాలు కైటపడ్డారు.

కాగా ఒక హైదరాబాద్ జిల్లాలోనే 218 మంది చనిపోయారు, మిగిలిన రూపులు కాపర్కారా జిల్లాలో సంభవించాయి-

80 వేల జనాభాగలనాల్గుగ్రామాలు ఇంకా జలమయమై ఉన్నాయనీ వాటిని చేరుకొనేదుకు రాకపోకల సౌకర్యాలేమీ లేనందున అక్కడివారి పరిస్థితు లేమిటో తెలియడంలేదనీ పశ్చిమ పాకిస్తాన్ రవాణా మంత్రి అన్నాడు.

అధికారికంగా తుఫాను పీడిత ప్రాంతమని ప్రకటించిన ప్రాంతము దున్నాల్గు వెలలపాటు ఉచితంగా ఆహార ధాన్యాల సప్లయిని 10 లక్షల రూపాయల విలువగల సహాయతా కార్యక్రమాన్ని చేపట్టడానికి తలపెట్టబడింది.

.....

కేరళ పాండిచేరి రాజకీయ పరిస్థితి

పరిశీలనకు ఎ. ఐ. సి. సి. ప్రతినిధుల పంప నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 19

కేరళ పాండిచేరిలలో జనరల్ ఎన్నికలు జరుగనున్నందున అక్కడి రాజకీయ పరిస్థితిని మదింపువేయడానికి కొందరు ప్రతినిధుల బృందాలను కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిన్న నిర్ణయించినది. ఈ రాష్ట్రాలకు పంపబడే ఎ.ఐ.సి.సి. ప్రతినిధులు పార్లమెంటరీబోర్డుకు నివేదికల అందచేస్తారు- కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ ఆగస్టులో కేరళకు వెళ్ళనున్నారు.

—

ఢిల్లీకి సోవియట్ ప్రథమ డిప్యూటీ మంత్రి రాక

న్యూఢిల్లీ, జూన్ 9

సోవియట్ యూనియన్ పర్యటక డిప్యూటీ మంత్రి అనాస్టాస్ మికోయాన్ ఇండోనీషియాకు వెళ్ళుతూ శనివారం ఉదయం ఢిల్లీకి 11 గంటలకు వచ్చి ఆదివారం రాత్రి పది గంటలకు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారు వీరు జకార్తాకు వెళ్ళే పదిమంది సభ్యులుగల సోవియట్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. వీరు ఢిల్లీలో ప్రధాని శాస్త్రి, ఆర్థిక మంత్రి టి. టి. కెనుతలువగలరు.

—....

శాసన మండలికి నామినేటెడ్ సభ్యులు

హైదరాబాద్, జూన్ 19

రాష్ట్ర శాసన మండలికి ఈ దిగువ వారు నామినేట్ చేయబడినారు:

1-శ్రీ గురం జాషువా, 2-ఎ.వి. సుబ్బారావు (చక్రపాణి), 3- కె. కోటిరెడ్డి, 4- జాఫర్ అలీ.

కృశ్చేవ్ శపథం

ఓడెస్సా, (జెన్నార్కు) జూన్ 19

పదెనిమిదేండ్లలో సోవియట్ వ్యవసాయం మార్పు చెందనిచో తాను కమ్యూనిస్టుగా జీవించలేనని రష్యా ప్రధాని కృశ్చేవ్ నిన్న శపథం ప్రకటించాడు.

పదెనిమిదేండ్లలో సోవియట్ వ్యవసాయం అభివృద్ధి చెంది స్వయం సమృద్ధం కావడమేకాక ఎగుమతికి కూడా అనువుగా కాగలదని ఈ సంగతి మీరు అతురాలా వాసుకోవచ్చునని కృశ్చేవ్ ఇక్కడొక విందు సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ ప్రకటించాడు.

.....

అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ నుండి దక్షిణ ఆఫ్రికా బహిష్కరణ

48 వ సమ్మేళనపు ప్రత్యేక కమిటీ పరిశీలన

జెనీవా, జూన్ 19

రెండుదినాల క్రితం 48 వ అంతర్జాతీయ కార్మిక సమ్మేళనం ఇక్కడ ప్రారంభమైంది. ఈ సమావేశం సందర్భంగా దక్షిణాఫ్రికాను బహిష్కరించేందుకుఉద్దేశిస్తూ అజెండాలో మూడు అంశాలు పరిశీలించబడుతాయని తెలుస్తున్నది. ప్రత్యేక కమిటీ ఈ విషయం ఆలోచిస్తున్నది.

ఈ అంతర్జాతీయ కార్మిక సమ్మేళనం మూడువారాలు సాగుతుందనుకుంటున్నారు.

—

వినోబాతో షేకబ్దుల్లా భేటీ

జయప్రకాశ్ నారాయణ సమాలోచనలు

వార్ధాగంజ్, జూన్ 19

భూదానోద్యమ నాయకుడు వినోబాభావేతో షేకబ్దుల్లా జూన్ 26 న సమావేశమై చర్చలు జరుపనున్నారు. ఈ సమావేశాన్ని గురించి నిన్న వినోబాభావేతో శ్రీజయప్రకాశ్ నారాయణ సంప్రదించారు.

డాక్టర్ల సలహాపై పూర్తిశాంతి నిమిత్తం ఆచార్యభావే నేడుపౌనార్ వెళ్తున్నారు.

—

విద్యుత్ సప్లయికి ఉపయోగపడే కొత్త పరికరం

లండన్, జూన్ 19

విద్యుచ్ఛక్తి పంపిణీకి ఉపయోగపడే "అన్ లోడ్" టాప్ చైజరను థోపాల్ లోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారంలో తయారుచేసినారు భారత దేశంలో ఇట్టి పరికరం తయారు కావడం ఇదే మొదటిసారి.

విద్యుచ్ఛక్తి పంపిణీ విద్యుత్ కొలుములూ, ట్రాక్టర్ పనులలో ట్రాన్స్ ఫార్మర్లకు ఈ కొత్త పరికరాన్ని అమర్చుతారు.

—....—

ప్రాథమికోపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం

కావించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 19

సత్వరమే పరిష్కారము కావలసి ఉన్న ప్రాథమిక ఉపాధ్యాయుల కేసులు ఇంకనూ విద్యాశాఖలో అపరిష్కృతంగా ఉన్నాయని అఖిలభారత ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య (ఆంధ్రప్రదేశ్ శాఖ) అధ్యక్షుడు శ్రీ కె. జనార్దన్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రాథమికోపాధ్యాయుల అలవెన్సు పునరుద్ధరణ, తెలంగాణ స్కేల్ హోల్డర్లకు కరువు భత్యం హెచ్చింపు, ప్రాథమిక ఉపాధ్యాయులకు సెలెక్షన్ గ్రేడు వంటిసమస్యలు ఉపాధ్యాయులను ఇబ్బందిపెడ్తున్నాయని పేర్కొనబడినది. ఈ సమస్యను కూలంకషంగా పరిశీలించడానికిగాను పేకమీషనును ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన చెప్పారు.

—

జస్టిస్ శేషాచలపతి

హైదరాబాద్, జూన్ 19

ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమిషన్ వ్యాయమూర్తి శ్రీ శేషాచలపతి ఈ నెల 21 వ పాయంత్రం 6-15 నిముషాలకుఫతేమైదాన్ లోని ప్రెస్ క్లబ్ లో ప్రసంగిస్తారు.

(2 వ పేజీ తరువాయి)

బి.టెక్ 5

రోల్ నెం: 212 గల విజయరాఘవన్ అనుఅభ్యర్థిడిస్టింక్షన్‌తోప్యాసు అయ్యారు.

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి

227 మీర్ అసద్ అలీఖాన్.
235 కె. వెంకట రమణమూర్తి.
229 ఎస్. వెంకటరమణి.

ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 207 208 209 210 211 213 214 215 216 217 218 219 220 221 222 223 224 225 226 228 230 231 232 233 234 236 237 238 239 240 241 242 243 244.

....—....

సింగరేణి గనుల వద్ద నెహ్రూ స్మారక మందిరం

నిర్మాణానికి నిర్ణయం

కొత్తగూడెం, జూన్ 19

సింగరేణి బొగ్గుగనులవద్ద సముచిత రీతిని స్వర్గీయ నెహ్రూ స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలని నిర్ణయించబడింది.

సింగరేణి కాలరీలు- పౌరులసంఘం ఆధ్వర్యాన జరిగిన సభకు కాలరీల అడిషనల్ జనరల్ మేనేజర్ శ్రీ ఎల్. ఆర్. పారా అధ్యక్షత వహించారు.

ఒక సమావేశ మందిరం నిర్మించి దానికి ఒక గ్రంథాలయం, పఠనాలయం అనుబంధంగా ఏర్పాటు చేయాలనీ ఆ సమావేశ మందిరానికి నెహ్రూ స్మారక మందిరం అని పేరుంచాలనీ ఆమోదించారు. ఇందుకై నిధిసేకరణకుఎల్లరూ చేయూతనివ్వడానికి అంగీకారం తెలిపారు.

శ్రీ ఎల్. ఆర్. పారా అధ్యక్షుడుగా శ్రీ బి. జి. ప్రధాన్, శ్రీమతి ప్రభా ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎల్. భాస్కరరావు కార్యదర్శిగా, ఒమర్ హాయత్ కోశాధికారిగా మరో 10 మంది సభ్యులతో ఇందుకై ఒకకమిటీ ఏర్పాటు చేయబడింది.

—

జాతీయ క్రమశిక్షణ - వ్యాయామ విద్య

శిక్షణ గడువు పొడుగింపు

న్యూఢిల్లీ, జూన్ 19

జాతీయ క్రమశిక్షణ, వ్యాయామ విద్యాప్రచారకేంద్ర శిక్షణ గడువు ఆరు నెలల నుంచి తొమ్మిది నెలలకు పెంచడానికి నిర్ణయించబడింది. రాజస్థాన్ లోని శిక్షణ, మధ్యప్రదేశ్ లోనిబార్ నహోర్ లోని శిక్షణ కేంద్రాలు రెండు తక్షణమే తొమ్మిది నెలల కోర్సును ప్రారంభించగలవు. ఆశిక్షణ కేంద్రాల లోని అధ్యాపకులకు యీ మార్పు దృష్ట్యా ప్రత్యేక శిక్షణ యిస్తారు.

బ్రిటిష్ గయానాలో 51 మంది మృతి

జార్జిటౌన్, జూన్ 19

జార్జిటౌన్‌కు 20 మైళ్ళు తూర్పున గల చిక్స్‌టన్ గ్రామంలో విధ్వంసకారులు ఇరువురు భారత జాతీయుల్ని కాల్చిచంపారు- నిన్నరాత్రి బ్రిటిష్ కాలనీలో రంగుజాతుల కొట్లాటలు సంభవించాయి.

276 రోజుల నుండి సాగుతున్న చక్కెర పారిశ్రామికుల వివాదం సందర్భంగా జరిగిన కల్లోలాల్లో ఇప్పటికి బ్రిటిష్ గయానాలో 51 మంది చనిపోయారన్నమాట.

—

రాజస్థాన్‌లో ఆహార పరిస్థితి

జైపూర్, జూన్ 19

గోధుమ బార్లీ వస్తు ధాన్యాలు తొన్నలు మొక్కజొన్న సజ్జముదలగు ఆహార ధాన్యాలను ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు రవాణా చేయడాన్ని నిషేధించుటకు రాజస్థాన్ ప్రభుత్వము నిర్ణయించింది.

నేడే చూడండి

బి. ఆర్. ప్రొడక్షన్స్:

తీటులమీది పెళ్లి

తా: జగ్గయ్య, చలం, రమణమూర్తి, రమణారెడ్డి, పి. ఎస్. ఆర్. కుటుంబరావు, హేమలత, కృష్ణకుమారి, గుమ్మడి, సూర్యకళ

నిర్మాత, దర్శకుడు:
ఘంటసాల కృష్ణమూర్తి

సెలెక్టు-బాలాజీ

ఆటలు: 3-30, 6-15, 9-30

—ఉషా ఫిలిమ్స్ విడుదల.

నేటి రాత్రి

సర్గమ్ చిత్రాన్:

రుస్తుమే రోమ్

కమల్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

తాజ్‌మహల్

మల్లేపల్లి

నేడు, రేపు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30

—డీలక్స్ ఫిలిమ్స్ విడుదల.

12వ సంయుక్త వారం!

అశోక్- హైదరాబాద్

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

అశోక్ టాకీసులో కీ॥ శే॥ పండిట్ నెహ్రూ అస్తినిమజ్జన వార్తా చిత్రం చూపబడుచున్నది.

—ఈస్టిండియా రిలీజ్.

42వ వారం!

బుధ్ ఫిలిమ్స్ హైదరాబాద్ అంజలి సినీ బ్రదర్స్

అతి రమణీయమైన పుమకథ
అతిమధురమైన గానసుధ...

ఆటలు. 2-30, 6-15, 9-30

4వ సంయుక్త వారము



తా: వి. పరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, నంబియార్, అశోకన్.

రీగల్ — హైదరాబాద్
రాహత్ — ముషీరాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

స్వర్గీయ పండిత నెహ్రూ అంత్యక్రియలకు సంబంధించిన పూర్తి నిడివి డాక్యుమెంటరీ రీగల్ లో చూపబడుచున్నది.

—ఉషా ఫిలిమ్స్ విడుదల



రాజుతో ప్రిన్సుసౌవన్న ఫౌమా చర్చలు

వియంటైన్, జూన్ 19

లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా యీవేళ లావోస్ రాజు నివసిస్తున్న రాజధాని లువాంగ్ ప్రవాంగ్‌కు వెళ్ళి తిరిగి వచ్చాడు. అక్కడ ప్రిన్స్ సౌవన్న ఫౌమా రాజు సావంగ్ వతానాకు తనమంత్రివర్గంలో చేరే మగ్గురు కొత్త వారి పేర్లను సమర్పించి ప్రస్తుత యుద్ధ పరిస్థితిని వివరించి వచ్చాడు ని

లావోస్‌ను సమైక్యంగాఉంచి దాని సార్వభౌమత్వాన్ని తటస్థతత్వాన్ని కాపాడాలని రాజు సావంగ వతానా వక్కాణించినట్లు ప్రిన్స్ సౌవన్న ఫౌమా తెలిపాడు.

దక్షిణాఫ్రికా వర్ణ వివక్షా విధానం

వ్యతిరేక చర్యలుగైకొనడం

సమితి పరిశీలన

ఐక్యరాజ్య సమితి; జూన్ 19

దక్షిణాఫ్రికా మరియు దాని వర్ణ వివక్షావిధానానికివ్యతిరేకంగాచర్యలు గయికొనడానికి గల అవకాశాన్ని, తత్సంబంధమైన చిక్కులగురించి మండలిలోని సభ్యదేశాల నిపుణులు సాంకేతిక మరియు ఆచరణాత్మకమైన పరిశీలన జరపడానికి భద్రతా మండలి అధికారమిచ్చినది.

ఈవిషయానికి సంబంధించి లొలివియా-నాల్వేలుతయారుచేసిన ముసాయిదా తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించినది.

నేటిరాత్రి నేటిరాత్రి

సర్వజన రంజకమైన ఈ సాంఘిక మనోహర చిత్రంలోని ప్రణయ ఘట్టాలనూ అపరాధ పరిశోధన నైపుణిని క్రిక్కిరిసిన ప్రేక్షకులు ప్రతివారూ ఆనందించి అభిమానించి ప్రశంసలందజేస్తున్నారు.

శ్రీ దేవి ప్రొడక్షన్స్:

దొంగను పట్టిన దొర

నిర్మాత: తోట సుబ్బారావు — దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం — సంగీతం: కె. వి. మహదేవన్

తా: వి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, శకుంతల, ఎం. ఆర్. రాధ, నంబియార్.

ప్రభాత్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

పండిత నెహ్రూ చితాభస్మనిమజ్జన దృశ్యాలు గల పూర్తి నిడివి న్యూస్‌రీల్ రాజేశ్వర్ టాకీస్‌లో ప్రదర్శింపబడుతుంది.

పూర్ణా పిక్చర్స్ విడుదల.

శ్రీజవహర్లాల్ నెహ్రూ ఫొటోగ్రాఫుల ప్రదర్శనం

న్యూయార్కులోని ప్రపంచ ప్రదర్శనంలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 19

కీ. శే. ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ జీవితవిశేషాలనూ, కార్యకలాపాలనూ వివరించే ఫొటోగ్రాఫుల ప్రదర్శనాన్ని న్యూయార్కులో ప్రపంచ ప్రదర్శనములో యేర్పాటుచేయటానికి భారత ప్రభుత్వము నిశ్చయించింది- దీనితో ప్రధానముగా కీ. శే. ప్రధాన మంత్రి జీవిత విశేషాలను వివరించే ఫొటోగ్రాఫులు ప్రదర్శించబడుతాయి- ఆయనరచించిన సాహిత్యగ్రంథాలనూ ఆయన నిర్వహించిన వివిధ కార్యకలాపాలను వివరించే యితరములను గూడా ఈ ప్రదర్శనములో ప్రదర్శిస్తారు- కీ. శే. ప్రధానమంత్రి జీవితానికి సంబంధించిన ఫిల్ములను ప్రదర్శించటానికి ప్రత్యేక యేర్పాట్లు గూడా జరుగుతాయి-

కీ. శే. ప్రధాన మంత్రి జీవితానికి సంబంధించిన ఫొటో గ్రాఫులూ, ఫిల్ములూ మొదలయినవాటిని ఈ దేశంలోనూ, విదేశాలలోనూ ప్రజలనుంచి సేకరించే బాధ్యత భారత ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ ఆఫీసరుకు, ఈ ప్రదర్శనను యేర్పాటు చేస్తున్న సంఘం అప్పగించింది-

కీ. శే. ప్రధానమంత్రి వ్యక్తిత్వాన్ని కార్యకలాపాలనూ వివరించే ఫొటోగ్రాఫులు, ఫిల్ములు, లేఖలు మొదలైనవి పంపవలసిందని ఆయన వివిధ సంస్థలకూ వ్యక్తులకూ విజ్ఞప్తిచేశారు-

వాటిని లేదా వాటిని గురించిన సమాచారాన్ని శ్రీ ఎల్-ఆర్-నయ్యార్, భారత ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ అఫీసరుఆకాశవాణిభవన్ పార్లమెంట్ స్ట్రీట్ న్యూఢిల్లీకి పంపాలి- ఆకవరుమీద "నెహ్రూ ప్రదర్శనం" అని వ్రాయాలి- కావలసినట్లయితే ఆ ఫొటోగ్రాఫులూ, ఫిల్ములూ లేఖలూ, ప్రదర్శన అనంతరం తిరిగి పంపివేయబడతాయి.

నిరాయుధీకరణ చర్యలపై చర్చకు జెనీవాసభ ఆమోదం

జెనీవా, జూన్ 19

అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితిని సడలించడానికిగాను రూపొందించిన నిరాయుధీకరణ చర్యలపై వచ్చే ఐదు వారాల్లో చర్చించడానికిగాను 17 దేశాల నిరాయుధీకరణ సమావేశము ఆమోదించినది.

తగ్గించబడిన సైనికబడ్జెట్లు, అణ్వాయుధాలను తగ్గించడంవంటి పెక్కు అంశాలుకూడా చర్చకురానున్నాయి

నియోజకవర్గాల పునర్విభజన సంఘం

జులై 4,6 తేదీలలో విశాఖపట్టణంలో సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 19

శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలలోని పార్లమెంటు నియోజకవర్గాలు, శాసనసభా నియోజకవర్గాల విషయంలో పునర్విభజన సంఘం చేసిన ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సూచనలు పరిశీలించడానికి నియోజకవర్గాల పునర్విభజన సంఘం విశాఖపట్టణంలో జులై 4,6తేదీలలో కలెక్టరు ఆఫీసు కోర్టు హాలులో ఉదయం 10గంటల నుంచి బహిరంగ సమావేశాలు జరుపుతుంది. ఆసంఘం నేడు జారీచేసిన ఒకప్రకటనలో పైవిషయాలు పొందుపరచబడ్డాయి. అందులో యింకా యిలావుంది. జులై 4వ తేదీన యీ క్రింది నియోజకవర్గాలకు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలు పరిశీలిస్తారు.

శాసనసభ నియోజకవర్గాలు:పాతపట్నం, కొత్తూరు, పార్వతీపురము, సాలూరు, ఉనుకూరు, రణస్థలం, పొందూరు, చీపురుపల్లి -శ్రీకాకుళం జిల్లా-, రామచంద్రపురం, తెయ్యేరు, నాగారం, అశ్వవరం, అమలాపురం, కొత్తపేట, రాజోలు -తూర్పు గోదావరి జిల్లా- జులై 6వ తేదీ సమావేశములో ఈక్రింది నియోజకవర్గాల తాలూకువి పరిశీలిస్తారు.

శాసనసభా నియోజకవర్గాలు:గజపతినగరము,పాయకరావుపేట,విజయనగరం, శృంగవరపుకోట, భీమునిపట్టణం, భోగాపురం, విశాఖపట్టణం,కొత్తవలస, మాడుగుల, గోంప, చోడవరం, నర్సీపట్నం, చింతపల్లి, ఎలమంచిలి.

ఈసంఘం ఎదుట స్వయంగా వివరించదలిచినవారు స్వంత ఖర్చులపై వచ్చి నిర్ణీత సమయంలో, నిర్ణీత స్థలములో హాజరుకావాల్సివుంది.

తూర్పు పాకిస్తానులోని భారత లంకలు

శరణార్థుల పునరావాసానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 19

తూర్పు పాకిస్తాన్ లోని భారత లంకల నుంచి వచ్చిన శరణార్థులకు సహాయం, పునరావాస కల్పనలకు సంబంధించి తూర్పుపాకిస్తాన్ నుంచి వచ్చే శరణార్థులను (1.1.64 వ తేదీ తర్వాత భారత దేశానికి వలస వచ్చిన వారు) చూచినట్లే చూడాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది తదనుగుణముగా తూర్పు పాకిస్తాన్‌లోని భారత లంకలనుంచి వస్తున్న శరణార్థులను ముందు మధ్యప్రదేశ్‌లో రాయపూర్ సమీపంలో ఏర్పాటైన శాశ్వతశిబిరాలకుపంపి ఆటుతర్వాత తెంగాలు కాక మిగతా రాష్ట్రాలకు తరలించి ఆయా రాష్ట్రాలలో పునరావాసం కల్పించడం జరుగుతుంది.

వారికి వ్యవసాయ రంగంలో పునరావాసం కల్పించడం సాధ్యంకాదనీ, వారు కాయకష్టం చెయ్యడానికి, వ్యవసాయేతర వృత్తులు స్వీకరించడానికి సిద్ధపడాలనీ స్పష్టం చెయ్యడంకూడా జరిగింది.

వ్యవసాయ రంగంలో ఏకొద్దిమందికో పునరావాసం కల్పించడం జరిగినా వారికి వ్యక్తిగతంగా భూములు ఇవ్వడము విలుకాదనీ; వారు ప్రభుత్వ లేదా సహకార వ్యవసాయ క్షేత్రాలలో పని చెయ్యవలసి వుంటుందని కూడా తెలియ చెయ్యబడింది.

తూర్పు పాకిస్తాన్‌లో ఇటువంటి భారతలంకలు 122 వరకు ఉన్నాయి. వీటి జనాభా సుమారు 15,000.

ఇండోనీషియా గెరిల్లాల ఉపసంహరణ

ఇష్టాగోష్ఠి అనంతరం ప్రార్థనలు, నినాదాలు

జేబేదు (సారవాక్), జూన్ 19

ఈ ఉదయం ఇక్కడి గస్తీకేంద్రాన్ని వాటి ఇండోనీషియా సరిహద్దుల్లోని అడవుల్లోకి ఉపసంహరించుకొనేముందు 82మంది ఇండోనీషియా గెరిల్లాలజట్టు శాంతిని కోరుతూ ప్రార్థనలు సలిపింది.

సారవాక్ సరిహద్దున ఉన్న థాయి పశ్చిమక బృందం వారి ఉపసంహరణకు ఉత్తర్వునిచ్చింది.

అగ్రనాయకులు, చేతి బాంబులు గల 82మంది సాయుధ గెరిల్లాలు నిన్న అడవులనుండి బైటపడగా సురక్షితంగా వారిని గస్తీకేంద్రానికి పోనిచ్చారు. వీరంతా 23-25సంవత్సరాల మధ్య వయస్సువారు-వారు మలేషియా సైనికులతో సారవాక్ పోలీసులతో ఇష్టాగోష్ఠిగా ముచ్చటించారు-వారికి వేడి టీ ఇవ్వబడింది- వారు ప్రార్థనలు సలిపి "థాయిలాండ్ చిరకాలం విజయము పొందాలి- సుకర్నో చిరంజీవి కావాలి" అని నినాదాలు చేసుకొంటూ ఇండోనీషియా సరిహద్దుల్లోకి వెళ్ళిపోయారు.

సినీమా పరిశ్రమను జాతీయం చేయాలి: కె.ఏ.అబ్బాస్ సూచన

ప్రతికారచనా రంగంలో త్రిదశాబ్దిగా వచ్చిన మార్పులగురించి హైద్రాబాద్ 'ప్రెస్‌క్లబ్' సమావేశంలో వివరణ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19

చలనచిత్ర పరిశ్రమను జాతీయం చేయడానికి వ్యక్తిగతంగా తాను సుముఖుడనని, పరిశ్రమ సమస్యాయిల్లో ప్రవర్తమానం కావడానికి జాతీయకరణ బహుధాద్రోహ కారకమవుతుందనీ, సినీ జనులందరికీ సమానావకాశాలు లభిస్తాయనీ, ఈజాతీయకరణ ఏవిధముగా జరుగవలసినదీ తాను ప్రస్తుతం ఇదమిత్థంగా చెప్పలేకపోయినప్పటికీ, ప్రభుత్వం కొంతమంది నిర్మాతలను, దర్శకులను ఎంపికచేసి, వారిని రిజిస్టరు లైసెన్సు హోల్డర్లుగా (చిత్రాలనిర్మాణానికి) నమోదుచేసుకొని, వారిచేత సినీమాలు తీయించాలని విఖ్యాత నవలాకారచయిత, "చలనచిత్రనిర్మాత" దర్శకుడు శ్రీఖ్వాజాఅహ్మద్ అబ్బాస్ నేటఉదయం హైదరాబాదు "ప్రెస్ క్లబ్" ఆవరణలో ఏర్పాటుచేసినఇష్టాగోష్ఠిలో చెల్లడించారు.

నగరంలో "మెహర్ బార్ సప్నా" సినిమా ప్రదర్శనల సందర్భంగా నటీనటులతో, సాంకేతిక నిపుణులతోపాటు హైదరాబాదుకు విచ్చేసిన శ్రీ కె. ఏ. అబ్బాస్ గౌరవార్థం ప్రెస్ క్లబ్ ఈసమావేశాన్ని ఏర్పాటుచేసినది.

అదిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బి. వి. గోపేశ్వరరావు శ్రీ అబ్బాస్‌కు క్లబ్ తరఫున స్వాగతంచెప్పుతూ, రచయితగా వ్యాఖ్యాతగా, సినీమానిర్మాతగా ఆయన ఆర్జించిన కీర్తిని, చేసిన కృషిని సభ్యులకు తెలియజేస్తూ "ప్రెస్ క్లబ్" ఏర్పాటుగురించి సాధిస్తున్న ప్రగతిని గూర్చి శ్రీ అబ్బాస్‌కు సంక్షిప్తీకరించారు.

ప్రాతికేయుడు-సత్యాగ్రహి

విద్యార్థి జీవితంలో (1931వ సంవత్సరంలో) ఉండగానే తాను పత్రికా రచనా రంగంలో విలేఖరిగా ప్రవేశించానని,ఆరోజుల్లో జాతీయోద్యమం మహోద్ధృత స్వరూపాన్ని దాల్చిఉండినదనీ, ఆఉద్యమ పటిష్టతకు ఆనాటి విలేఖరులు శతధా పరిశ్రమించారనీ తెలుపుతూ, ఉదాత్తాదర్శశీలసంపన్నులైన పత్రికా రచయిత సత్యాగ్రహి సదర్శకుడని జాతిపిత మహాత్మాగాంధీ తమకుచెప్పారనీ, అది అక్షరాలా సత్యమనీ, ప్రతి పాత్రికేయుడు అందుకు కృషిచేయాలని శ్రీ అబ్బాస్ సూచించారు.

ఆనాటి విలేఖరుల వార్తలసేకరణా విధానాన్ని, వారి ఆర్థికస్థితి గతుల్ని పోలాహరణంగా తెలియజేస్తూ,పత్రికా రచన నేడు బహుముఖంగా పురోభివృద్ధిని సాధించినదనీ, నేటి పాత్రికేయుల ఆర్థికస్థితి ఆనాటికన్న మెరుగైనదని తెలియజేశారు.

నెహ్రూ నిర్యాణ అనంతరం దేశములో జాతీయత, దక్షిణపథం పేరట పత్రికా రంగంలో తలయెత్తుతున్న శక్తులగూర్చివివరిస్తూ వ్యక్తిగతమైనటి మరియు అవినీతికర్షితమైన విషయాలే అందుకు కారణమనీ శ్రీ అబ్బాస్ చెప్పారు.

సినీమారంగం

తాను సినీమా రంగంలో సమీక్షకుడిగా ప్రవేశించానని,చిత్రాలగురించి తాను తీవ్రమైన విమర్శలు వ్రాయగా తాను అప్పుడు పనిచేస్తున్న పత్రికకు "ప్రకటనలు"రాకపోవడమే కాకుండా నిర్మాతలు, తనను కొనడానికై వేసిన ఎత్తులను అనంతర పరిస్థితులను ఉదహరించారు.

సమీక్షకుడుగా, కథారచయితగా, నిర్మాతగా, దర్శకుడుగా కావడానికి కొంతమంది వ్యక్తులు తనను "కవ్వించడమే" కారణమనీ అబ్బాస్‌అన్నారు"

విజయవాడ గృహదహనాలు

విజయవాడ గృహదహనాలగురించి అబ్బాస్ సభ్యుల్ని ప్రశ్నించి విషయం తెల్సుకొన్నారు. "అయితే ఈగృహదహనాలకు కమ్యూనిస్టులు మాత్రం కారకులు కాజాలరని నేనిప్పారు" అనే ఈగృహదహనాల కారణమేమిటో,ఎవరు కార్యులో అడుగుతే తెలుసుకోడానికి కొందరు పత్రికారచయితలు విజయవాడవెళ్ళి ప్రజలతో మాట్లాడి వాస్తవికాన్ని ఒక నివేదికలో బహిర్గతం చేస్తేఅది దేశానికేంతో మేలుచేకూరుస్తుందనీ, శ్రీఅబ్బాస్ గట్టిగాచెప్పారు

ప్రెస్‌క్లబ్ ప్రగతిపట్ల అబ్బాస్ అసక్తి కనపర్చారు.

సినిమా అధ్యయన కేంద్రాలు స్థాపించాలి

భారత దేశంలో ఉత్తమ చలనచిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించడానికిగాను చలనచిత్ర అధ్యయన కేంద్రాలు (ఫిలిం స్టడీ సర్కిల్) మరియు అర్టుథియేటర్లను స్థాపించవలసిన అవశ్యకతను ప్రముఖ పత్రికా రచయిత, చలనచిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ గట్టిగా వక్కాణించారు.

హైదరాబాదు ఫిలిం స్టడీ సర్కిల్ "మెహర్ బార్ సప్నా" చలన చిత్ర కళాకారులకు, సాంకేతిక నిపుణులకు బృందానికి ఉర్దూ హాలులో కావించిన సన్మానంలో శ్రీ అబ్బాస్ మాట్లాడారు.

శాసన మండలిలోని ప్రతిపక్షనాయకుడు, స్టడీసర్కిల్ అధ్యక్షుడు శ్రీ మక్దూం మొహిద్దీన్ ఈ సన్మానోత్సవానికి అధ్యక్షత వహించారు.

కళాత్మక చిత్రాల వైఖరి

డబ్బు పెట్టుబడిదారులు, మరియు చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన తదితరుల అసహాయకర వైఖరి కారణముగా నిర్మాణంలో ఉన్న పెక్కు కళాత్మక చిత్రాలకు స్వస్తి చెప్పవలసి వస్తున్నదని శ్రీ అబ్బాస్ తెలియజేశారు.

ఇంగ్లీషు మరియు ఫ్రెంచి అర్టుథియేటర్ల పద్ధతిపై దేశంలో అర్టుథియేటర్ల నుస్థాపించాలనీ, అన్ని దేశాలకు చెందినట్టి కళాత్మక విలువ గల చిత్రాలను అప్పుడు ప్రదర్శింపగలుగవచ్చునని ఆయన గట్టిగా చెప్పారు

"మహర్ బార్ సప్నా" చిత్రాన్ని నిర్మించిన శ్రీ అబ్బాస్‌ను మక్దూం మొహిద్దీన్ అభినందించారు.

ఆచిత్రంలో హీరోహీరోయిన్‌లుగా నటించిన దిలీప్‌రాజ్ మరియు సురేఖ కూడా ఈ సందర్భంలో మాట్లాడారు.

అంతకు ముందు శ్రీ సులైమాన్ అరబ్ కళాకారులకు స్వాగతం చెప్పారు. స్టడీసర్కిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇజాజ్ ఖురేషి నివేదిక చదివారు.

విఖ్యాత నిర్మాత, దర్శకుడు మహబూబ్‌ఖాన్, జాతిపేత నెహ్రూ నిర్యాణ పట్ల సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ఒక తీర్మానం ఆమోదించబడినది.

పింపి ఫ్యాక్టరీలో సమ్మె విరమణ

పూనా, జూన్ 19

పింపిలోగల ప్రభుత్వ నిర్వహణలోని హిందూస్తాన్ యాంటిబయటిక్స్ కర్మాగారంలో నేడు తిరిగి పని ప్రారంభింపబడింది.

గత ఏడుదినాలుగా 1800మంది కార్మికులు కొనసాగించిన సమ్మె నేడు ముగిసి కార్మికులంతా పనుల్లో చేరారు.

జాతీయ ప్రయోజనాల నుద్దేశించే ఉత్పత్తి దృష్ట్యా సమ్మెను విరమించుకోవలసిందిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ కావించిన విజ్ఞప్తిని పాటించి కార్మికులు నిన్న అత్యవసర సమావేశం జరిపినప్పుడు కార్మిక ప్రతినిధులు-పాలక వర్గ ప్రతినిధులమధ్య అంగీకారం కుదిరింది.

కాంట్రాక్టిక చెల్లింపు విషయమై మేనేజ్‌మెంటు కావించిన ప్రతిపాదనను కార్మిక సంఘం నిరాకరించినప్పటికీ ఈఉదయం సమ్మె విరమించబడింది.

అఖిలభారత క్రీడా మండలి

న్యూఢిల్లీ, జూన్ 19

లెఫ్టినెంట్ కర్నల్ మహారాజ్ కుమార్, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ విజయ ఆనంద (విజయనగరం) శ్రీ టి. డి. రంగరామానుజం- వీరు మగురునీ భారతప్రభుత్వం అఖిలభారత క్రీడా మండలిలో యిప్పటినుంచి సభ్యులుగా నియమించింది. 1965 జూలై 15 తో ఈమండలి ప్రస్తుత కాలగడువు పూర్తయ్యేటంత వరకూ వీరు దీనిలో సభ్యులుగా వుంటారు.

శ్రీమతి రాజ్‌కుమారి అమృత్ కౌర్ మరణంతో యేర్పడిన ఖాళీలో విజయనగర్ మహారాజ్ కుమార్‌ను నియమించారు. శ్రీరంగరామానుజాన్ని ఈమండలి కోఆప్టు చేసుకుంది. మరో సభ్యుని గూడా కొద్దికాలంలో కోఆప్టు చేసుకుంటుంది. ఈమండలి సవరించిన నిబంధనావళి ప్రకారము ఈమండలి సభ్యులు అదనముగా ఇద్దరు సభ్యులను కోఆప్టు చేసుకోవచ్చును.

రాష్ట్రపతి సానుభూతి సందేశం

న్యూఢిల్లీ, జూన్ 19

ఇటీవల జపాన్‌లో భూకంపంవల్ల కల్గిన నష్టానికి సానుభూతిని తెలుపుతూ రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జపాన్ చక్రవర్తికి సందేశం పంపారు.

.....

చింతల జూటూరు గ్రామంలో ఘర్షణ

హైదరాబాద్, జూన్ 19

కడపజిల్లా చింతల జూటూరుగ్రామములో గత బుధవారం జరిగిన ఘర్షణలో ఇరువదిమందికి రాళ్లుతినరుటవల్ల గాయాలు తగిలినవి. ఈఘర్షణలో తుపాకులు గూడా వాడబడినవట. పోలీసులుఈకేసుదర్యాప్తు చేస్తున్నారు.

——

చీరెకునిప్పంటుకొని దుర్మరణం

హైదరాబాద్, జూన్ 19

గుంటూరులోని రామకృష్ణాపురం నివాసిని చేలోలు సీతమ్మ చీరెకు అకస్మాత్తుగా నిప్పంటుకొని ఒళ్ళు కాలి చనిపోయింది. ఈ సంఘటన గత మంగళవారం జరిగింది. వంట చేస్తుండగా చీరెకు నిప్పంటుకొని మంటలు వ్యాపించగా సహాయానికై సీతమ్మ అరచింది. భర్త వెళ్ళి నీరు చల్లి మంటలు ఆర్పి వెంటనే ఆమెను ఆస్పత్రిలో చేర్పినా ప్రయోజనం లేకపోయింది.

——

అగ్నిప్రమాదంలో బాలికమృతి

తాడేపల్లిగూడెం, జూన్ 19

ఉనికిలి గ్రామంలో అగ్నిప్రమాదం జరిగి దాదాపు వంద గుడిసెలు హరిజనులవి కాలిపోయినవి. ఈ ప్రమాదంలో ఒక బాలిక మరణించింది. కొమ్మర్రు గ్రామంలో గూడ అగ్నిప్రమాదం సంభవించి కొన్ని ఇండ్లు దగ్ధమైనాయి.

పంచ ఛూలీ పర్వతారోహకుల బృందం

న్యూఢిల్లీ, జూన్ 19

ఇంతకుపూర్వము ఆరోహించని పంచ-ఛూలీ పర్వత శ్రేణిలో ఇటీవల మూడు పర్వతశిఖరాలను ఆరోహించి విజయము సాధించిన ఏడుగురు సభ్యులతోకూడిన పర్వతారోహకుల బృందం ఈవేళ ఢిల్లీకి తిరిగి వచ్చింది.

ఢిల్లీలో ఈ బృందానికి రక్షణశాఖ ఉపమంత్రి డాక్టరు డి. ఎస్. రాజు, పర్వతారోహణ వ్యవహారాల భారతీయ సంస్థ కార్యదర్శి శ్రీ ఆర్. ఎం. చక్రవర్తి ఇంకా అనేక మంది అభిమానులు స్వాగతము చెప్పారు.

మే 19వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరి వెళ్ళిన ఈపర్వతారోహకుల బృందానికి ప్లయిట్ లెఫ్టినెంట్ ఎ. కె. చౌదరి నాయకత్వము వహించారు.

ప్రకటన

మెదక్ తాలూకా పెద్ద పెట్‌పల్లి నివాసి గోపాలయ్య కుమారుడు గోవిందయ్యకు యిందుమూలమున తెలియజేయునదేమనగా నీవు ఇల్లిటం వస్తానని చెప్పి నన్ను వివాహమాడితివి. కాని అప్పటినుండి నీవు రాక మరొకవివాహము చేసుకొనియున్నావు. ప్రకటన తేదినుండి వారం రోజులలోపు వచ్చి ఇల్లిటం వుండి నాతో కాపురము చేయగలవు లేనియెడల నాపైన నీకు ఏవిధమైన హక్కు ఉండదు.

ఇట్లు,

జయలక్ష్మి

చేగుంట, మెదక్ తాలూకా

ఆర్ట్స్ & సైన్స్ కాలేజీ కామారెడ్డి

ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధించబడినది.

కామారెడ్డిలో 20-7-1964 నుండి బి. యు. సి. తరగతులతో ఆర్ట్సు & సైన్సు కాలేజీని ప్రారంభించుచున్నామని తెలుపుటకు సంతసించుచున్నాము.

ప్రవేశం కోరేవిద్యార్థులు తమ దరఖాస్తులను 10-7-1964 లోపు ప్రిన్సిపాల్ ఆర్ట్సు & సైన్సు కాలేజి, కామారెడ్డికి పంపవలెను.

తప్పనిసరి సబ్జెక్టులు
(1) ఇంగ్లీషు
(2) తెలుగు

ఐచ్ఛికములు
(1) ఎకనమిక్స్
(2) హిస్టరీ

సైన్సులలో ఐచ్ఛికములు:
(1) ఫిజికల్ సైన్సులు, (2) గణితము
(3) బయోలాజికల్ సైన్సులు

ప్రవేశపు దరఖాస్తు ఫారములు 50 న. పై. చెల్లించి కాలేజి కమిటీ నుండి పొందవచ్చును.

కాలేజి కమిటి యొక్క
మేనేజింగ్ కమిటీ
కామారెడ్డి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

1964-65 సంవత్సరములోరకు దిగువ ఉడుపులు దుస్తుల సరఫరాకై కుట్టబడిన శాంపిల్స్‌తో సహా సమష్టిగా కాని విడివిడిగా కాని సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు మరియు శ్యాంపిల్స్‌ను దిగువ సంతకము చేసిన అధికారి 1964 జులై 3 వ తేదీన పగలు ఒంటి గంటలోగా తీసుకొని అదేరోజు పగలు 3 గంటలకు తమ కార్యాలయములో హాజరుగాఉన్న టెండరుదార్ల సమక్షంలో విప్పుతారు.

క్రమ సంఖ్య	ఉడుపులు దుస్తులు	అంచనా వేయబడిన విలువ
1.	158 ప్యూన్లకు	రు. 8298-00
2.	85 జవాన్లు చౌకీదార్లకు	2460-00
3.	16 వెహికిల్ టాక్స్ జవాన్లకు	500-00
4.	14 ప్రెజరీ జవాన్లకు	461-00
5.	258 అక్కాయి జవాన్లకు	17208-00
6.	44 డ్రైవర్లు 26 క్లీనర్లకు	2485-00
7.	1029 పురుష కార్మికులకు 1887 స్త్రీ కార్మికులకు	59652-00
8.	298 శానిటరీ జవాన్లకు	20889-00
9.	24 అక్కాయి ఇన్‌స్పెక్టర్లకు	2900-00
10.	కార్మిక సంక్షేమ నిమిత్తం	789-00
11.	27 హెడ్ కూలీలు సిద్ధివాలాలు ముకద్దమ్స్	1850-00
12.	18 ప్రెస్‌మెన్, దండకాష్, మరియు ఫిట్టర్లు	480-00
13.	8 రాత్రి చౌకీదార్లకు	150-00

మున్సిపల్ కార్యాలయము పనిచేసే రోజులలో ఒక రూపాయి చెల్లించి మున్సిపల్ ప్రెజరీ నుండి టెండరుపత్రములు మరియు అవసరమైన వస్తువుల షెడ్యూలు గల టెండర్ ఫారములు పొందవచ్చును. (ఈ ఫారములు మార్చుటకు వీలులేనివి.)

హైదరాబాద్ స్టేట్ బ్యాంకు సిటీబ్రాంచిలో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వాన్ మున్సిపల్ ఫండ్ పర్సనల్ డిపాజిట్ అకౌంటులో టెండరు నోటీసునందు అంచనా వేయబడినవిలువయొక్క 2 శాతము ద్రవ్యమును ఎర్నెస్టుమనీగా డిపాజిట్ చేసి, టెండరు వెంట రసీదు జతపరచవలెను.

టెండరువెంట జతపరచబడిన శ్యాంపిల్స్‌కు అనుగుణంగా దుస్తులు సరఫరా చేయబడవలెను. వీనిని చార్మినార్ పోలీసు మున్సిపల్ కార్యాలయంలో తమ స్వంతఖర్చుతో టెండరుదార్లు ఇవ్వవలెను.

ఆర్. గోపాలకృష్ణయ్య
డిప్యూటీ కమిషనర్.

10 పసంయుక్త వారం:

సురేష్ ప్రొడక్షన్స్ సమర్పించు:

రాముడు - భీముడు

నిర్మాత: డి. రామానాయుడు — దర్శకత్వం: చాణక్య — సంగీతం: పెండ్యాల

తా: ఎన్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, విజయలక్ష్మి, రాజనాల, సూర్యకాంతం.

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

సాగర్ టాకీసులో నెహ్రూ చితాభస్మాన్ని దేశమంతటా మరియు కాశ్మీర్, ఢిల్లీ, పంజాబ్, అస్సాం, నేపాల్, గుజరాత్, బెంగాల్, హైదరాబాద్, కేరళ, పాండుచేరి, మైసూర్, లక్నోలలోను మరియు పుణ్యనదులలో నిమజ్జనం చేయడం మరియు చితాభస్మాన్ని వ్యవసాయ క్షేత్రాలు, పర్వతాలపై చల్లిన దృశ్యముల వార్తా చిత్రం చూపబడుచున్నది.

అలంకార్ టాకీసులో శ్రీ నెహ్రూ మరణంపట్ల విదేశీ ప్రముఖులు శ్రద్ధాంజలులర్పించుట మరియు జంటనగరములలో అస్తికలపాత్ర ఊరేగింపు దృశ్యముల వార్తా చిత్రం చూపబడుచున్నది.

—వాణి రిలీజ్.

త్యాగము, సేవాభావాలను ప్రబోధించే నైతిక ప్రయోజనంతో యువతుల నిశిత మానసిక సంఘర్షణలను చిత్రించిన అద్భుత కుటుంబగాథగా ప్రశంసిస్తున్నారు....

బృందావన్ పిక్చర్స్:

* నైనేకహాం *

దర్శకత్వం: ఆత్మారాం — సంగీతం: ఎస్. డి. బర్మన్ — పాటలు: షకీల్

తా: నందా, విశ్వజిత్, నాజ్, రెహమాన్, మన్‌మోహన్‌కృష్ణ, దుర్గాఖోటె, అనితాసేన్, ఓంప్రకాష్.

ప్యాలెస్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మరియు లిబర్టీ-నాందేడ్ — లక్ష్మి-వరంగల్.

త్వరలో ఇంకా ముఖ్య కేంద్రాలలో

—కపూర్‌చంద్ బ్రదర్స్ రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A. P.